# మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A4284

www.manananationalistvoice.com | epaper.manananationalistvoice.com

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 92 | 26 గురువారం, ఫిబ్రవరి 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం



రిపోర్టర్లు కావలెను

మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం...

9666023180.8096660656 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.


### యూత్ కాంగ్రెస్ నేతల

## అరెస్ట్ సిగ్గుచేటు

### కేంద్రం చర్యను తప్పుపట్టిన ప్రియాంక

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 25 నేషనలిస్ట్ వాయిస్**



ఇటీవల ఢిల్లీలో జరిగిన ఎఐ సమ్మిట్‌లో కాంగ్రెస్ యువ నేతలు భారత్- అమెరికా ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ చొక్కాలు విప్పి నిరసన తెలిపారు. సమ్మిట్‌లో నిరసన చేసిన కాంగ్రెస్ నేతల్ని పోలీసులు అరెస్టు చేయడాన్ని కాంగ్రెస్ నేత, వయనాడ్ ఎంపి ప్రియాంక గాంధీ వాద్రా బుధవారం తీవ్రంగా ఖండించారు. ఈ అరెస్టు సిగ్గుచేటని ఆమె ధ్వజమెతారు. 'సత్యం కోసం, శాంతియుత, అహింసాయుత ప్రతిఘటన మనం గర్వించదగిన వారసత్వం. ఇది మహాత్మాగాంధీ, లక్షలాది మంది భారతీయుల పూర్వీకుల నుండి వారసత్వంగా వచ్చింది. ప్రపంచ ఒత్తిడికి తలొగ్గి భారతదేశ ప్రయోజనాలతో రాజీపడిన ప్రధానికి, ఆయన ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వరం పెంచడం 1.4 బిలియన్ల భారతీయుల ప్రయోజనాలకు మంచిది. ప్రజల గొంతును పెంచినందుకు యూత్ కాంగ్రెస్ సభ్యులపై తీసుకున్న చర్య తీవ్రంగా ఖండించదగినది.

## సిఎం రేవంత్‌తో అడోబ్ సిఇవో శంతన్ భేటీ

**హైదరాబాద్,ఫిబ్రవరి 25 నేషనలిస్ట్ వాయిస్**




తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని అడోబ్ సీఈవో శంతను నారాయణ్ కలిశారు. హైదరాబాద్‌లో సీఎంతో ఆయన భేటీ అయ్యారు. తెలంగాణ రైజింగ్ బోర్డు సభ్యుడిగానూ శంతను కొనసాగుతున్న నేపథ్యంలో గ్లోబల్ ట్రెండ్స్, కొత్త అవకాశాలతో రేవంత్‌తో చర్చించారు. ఉద్యోగాలపై ఏఐ ప్రభావం, గ్రీన్ ఎనర్జీ, ప్రభుత్వపరంగా చేపట్టాల్సిన చర్యలు తదితర అంశాలపై చర్చ జరిగింది. ఏఐని సమర్థంగా వినియోగించుకునే విషయంపై శంతను నారాయణ్‌తో రేవంత్ చర్చించారు.

## ఎప్‌స్టీన్‌ను కలవడం తప్పే

### రష్యన్ అమ్మాయిలతో సంబంధాలు నిజమే

### అయినా తానెలాంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడలేదు

### మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ ఆవేదన



**న్యూయార్క్,ఫిబ్రవరి25 నేషనలిస్ట్ వాయిస్**

మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకులు బిల్ గేట్స్ మరోసారి వార్తల్లో నిలిచారు. అమెరికా కోర్టు ఇటీవల విడుదల చేసిన జెఫ్రీ ఎప్‌స్టీన్ పత్రాల్లో బిల్ గేట్స్ పేరు ఉండటం తీవ్ర చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. ఈ విషయమై ప్రపంచ టెక్ దిగ్గజం గేట్స్ మరోసారి స్పష్టత ఇచ్చారు. ఇప్పటికే ఎప్‌స్టీన్‌తో తనకున్న సంబంధాలపై స్పందించిన ఆయన.. తాజాగా ఆ రహస్య ఫైళ్ల గురించి ప్రస్తావించారు. ఈ సందర్భంగా గేట్స్ ఫౌండేషన్ సిబ్బందికి క్షమాపణలు చెప్పారు. కానీ తాను ఏనాడూ చట్టవిరుద్ధ పనులు చేయలేదని పేర్కొన్నారు. లైంగిక నేరగాడు ఎప్‌స్టీన్‌తో గతంలో తనకున్న సంబంధాలపై స్పందిస్తూ గేట్స్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

# ఉగ్రవాదంపై పోరులో ఇజ్రాయెల్‌కు పూర్తి అండ

### ఇజ్రాయిల్ పార్లమెంటులో ప్రధాని మోడీ ప్రసంగం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి25 నేషనలిస్ట్ వాయిస్**

భారత ప్రధాని నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన నిమిత్తం ఇజ్రాయెల్ వెళ్లిన సంగతి తెలిసిందే. పర్యటనలో భాగంగా బుధవారం ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో ప్రధాని మోదీ ప్రసంగించారు. ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో ప్రసంగించిన తొలి భారత ప్రధాని తానేనని మోదీ అన్నారు. ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో ప్రసంగం గొప్ప గౌరవంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'భారత్, ఇజ్రాయెల్.. ప్రాచీన నాగరికత కలిగిన దేశాలు. ఇజ్రాయెల్‌తో 140 కోట్ల భారతీయుల స్నేహం, గౌరవం, భాగస్వామ్యం ఉంది. ఉగ్రవాదంపై పోరులో ఇజ్రాయెల్‌కు పూర్తి అండగా ఉన్నాం. ఉగ్రవాదంతో దశాబ్దాలుగా ఇబ్బంది పడుతున్నాం. ఉగ్రవాదానికి భారత్ పూర్తి వ్యతిరేకం. శాంతిస్థాపన అనేది అంత సులువైన విషయం కాదు. ఉనికి కోసం యూదులు అనేక కష్టాలు పడ్డారు'..ఇజ్రాయెల్‌ను గుర్తించిన 1950లోనే నేనూ జన్మించా. ఇజ్రాయెల్‌తో భారత్‌కు చరిత్రాత్మక సంబంధాలు ఉన్నాయి. ఇజ్రాయెల్ పౌరులను హమాస్ చంపడం దారుణం. ఇజ్రాయెల్ పౌరుల హత్యలను ఎట్టిపరిస్థితుల్లోనూ సమర్థించం. పాలస్తీనా సమస్యలపై స్పందించాల్సిన సమయం వచ్చింది. ఉగ్రవాదం విషయంలో ద్వంద్వ వైఖరి వీడాలి. భారత్ ఎప్పుడూ చర్చలు, శాంతినే కోరుకుంటుంది' అని అన్నారు. ఇజ్రాయెల్ పర్యటనలో ఉన్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆ దేశ పార్లమెంటులో ఘనస్వాగతం లభించింది. ఇజ్రాయెల్ పార్లమెంటు 'నెస్సెట్'ను ఉద్దేశించి మోదీ బుధవారంనాడు ప్రసంగించారు.

## యాదాద్రిలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

### రామావతారంలో హనుమంత వాహన సేవలో నారసింహుడు

**యాదగిరిగుట్ట, ఫిబ్రవరి25 నేషనలిస్ట్ వాయిస్**



యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు బుధవారం ఉదయం శ్రీరామ అలంకారంలో హనుమంత వాహన సేవపై యాదగిరి శ్రీలక్ష్మి నరసింహాస్వామి వారు ఆలయ తిరు మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. నయన మనోహరంగా స్వామివారు అలంకార సేవపై ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు. లోక కల్యాణం కోసం స్వామివారు వివిధ అవతారాలు ఎత్తారని ఈ సందర్భంగా అర్చకులు ఉపదేశించారు. ప్రత్యేకంగా తెప్పించిన పూలతో స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. వేద మంత్రలు, వేదపారాయణలు, మంగళ వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా స్వామి వారి ఊరేగింపు సేవ పై ఊరేగారు.

## గతం కన్నా ధృడంగా అమెరికా ఆర్థిక వృద్ధి

- దేశాన్ని మరింత ధృడంగా నిర్మించడమే లక్ష్యం
- సాదాసీదా స్థాయి నుంచి సుదృఢ అమెరికాను నిర్మించా
- పౌరుల సంక్షేమానికి తొలి ప్రాధాన్యం ఇస్తున్నాం
- ఇరాన్ అణు కార్యాక్రమాలతో అప్రమత్తంగా ఉన్నాం
- తన పాలనా ప్రయాణం యుగాలకు మలుపు
- స్టేట్ ఆఫ్ ది యూనియన్ కార్యక్రమంలో ట్రంప్ సుదీరఘ ప్రసంగం

**వాషింగ్టన్,ఫిబ్రవరి 25 నేషనలిస్ట్ వాయిస్**



అమెరికా గతంలో కన్నా దృఢంగా, మెరుగ్గా, సుసంపన్నంగా మారిందని ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ఇది అమెరికాకు స్వర్ణయుగం అని ఆయన వెల్లడించారు. మంగళవారం స్టేట్ ఆఫ్ ది యూనియన్ కార్యక్రమంలో ట్రంప్ మాట్లాడుతూ.. ఇది చారిత్రాత్మక కాలంగా అభివర్ణించారు. తన పరిపాలన ప్రయాణం.. యుగాలకు మలుపుగా ఉంటుందని తెలిపారు. దేశ ఆర్థికాభి వృద్ధి పరుగులు పెడుతుందన్నారు. భవిష్యత్తులో దేశాన్ని మరింత మెరుగు పరుస్తామని ట్రంప్ విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఉదయ్‌పూర్‌లో విరోష్ పెళ్లిసందడి

### హాజరవుతున్న అంబానీ కుటుంబం



**ఉదయ్‌పూర్,ఫిబ్రవరి 25 నేషనలిస్ట్ వాయిస్**

టాలీవుడ్ క్రేజీ జంట విజయ్ దేవరకొండ,రష్మిక మందన్న వివాహ వేడుకలు రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో ఘనంగా కొనసాగుతున్నాయి. ఫిబ్రవరి 26న జరగనున్న ఈ ప్రైవేట్ వెడ్డింగ్‌కు సంబంధించిన ప్రీవెడ్డింగ్ వేడుకలు ఇప్పటికే పీక్స్‌కు చేరుకున్నాయి. కేవలం 100 మంది అత్యంత సన్నిహితుల సమక్షంలో ఈ వేడుక జరగనున్నట్లు సమాచారం.

మిగతా 4లో

# సొంత భవనాల్లో రెవెన్యూ కార్యాలయాలు

### తహసిల్, ఆర్డీవో కార్యాలయాల నిర్మాణం

### అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి

**హైదరాబాద్,ఫిబ్రవరి25 నేషనలిస్ట్ వాయిస్**



ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శక పరిపాలన అందించాలనే లక్ష్యంతో తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సచివాలయంలోని తన కార్యాలయంలో బుధవారం రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి పొంగులేటి అ÷-దదె భవనాల్లో కొనసాగుతున్న తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాల గురించి ఆరా తీశారు. రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను ఆధునికీకరించి, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. మొదటి దశలో.. అద్దె భవనాల్లో కొనసాగుతున్న 60 తహసీల్దార్ కార్యాలయాలు, 5 ఆర్డీవో కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. రెండో విడతలో.. శిథిలావస్థలో ఉన్న 170 ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాలను నిర్మిస్తామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని భవనాలు ఒకే నమూనాలో, ప్రజలకు అందుబాటులో ఉండేట్లు డిజైన్ చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రితో చర్చించి డిజైన్లకు తుది రూపు ఇస్తామని వివరించారు. తక్కువ ఖర్చుతో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందేలా ఈ భవనాల నిర్మాణం ఉంటుందని పేర్కొన్నారు.

## 2019 ఈస్టర్ బాంబు పేలుళ్ల కేసు

### శ్రీలంక మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ అరెస్ట్

**కొలంబో,ఫిబ్రవరి25 నేషనలిస్ట్ వాయిస్**

2019 ఈస్టర్ బాంబు పేలుళ్ల కేసులో శ్రీలంక మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్‌ను దర్యాప్తు అధికారులు అదుపులోకి తీసుకున్నారు. బుధవారం తెల్లవారుజామున రాజధాని శివారులో రిటైర్డ్ మేజర్ జనరల్ సురేష్ సల్లేను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈస్టర్ ఆదివారం పేలుళ్లకు కుట్ర పన్నడం, సహాయం చేయడం మరియు ప్రోత్సహించినందుకు ఆయనను అరెస్ట్ చేశారని అన్నారు. గోటబయ రాజపక్స అధ్యక్షుడైన తర్వాత 2019లో స్టేట్ ఇంటెలిజెన్స్ సర్వీస్ (ఎస్ఐఎస్) చీఫ్‌గా సురేష్ పదోన్నతి పొందారని, ఆత్మాహుతి బాంబుదాడులకు సహకారం అందించారని దర్యాప్తు అధికారులు పేర్కొన్నారు. సురేష్ ఇస్లామిక్ బాంబర్లతో సంబంధం కలిగి ఉన్నాడని, దాడికి ముందు వారిని కలిశారని బ్రిటన్ మీడియా 2023లో వెల్లడించింది.

# మొబైల్ ఫోన్ల రికవరిలో అద్భుత ఫలితాలు సాధిస్తున్నా జిల్లా పోలీస్ యంత్రాంగం

6 లక్షల విలువ గల 63 మొబైల్ ఫోన్లు రికవరీ...

మొబైల్ యజమానులకు అందజేత.

మొబైల్ ఫోన్ పోయిన,చోరికి గురైనా www.ceir.gov.in (CEIR )

అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలి.

జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్.

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25**



జిల్లా పోలీస్ కార్యాలయంలో సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేసి జిల్లాలో గత కొన్ని రోజుల నుండి పోయిన , చోరీకి గురైన సుమారు 6లక్షల రూ.విలువ గల 63 ఫోన్ల ఆచూకీ మన రాష్ట్రంలోనే కాకుండా పొరుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుండి రికవరీ చేసి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా సంబంధిత మొబైల్ ఫోన్ల యజమనులకి అందజేయడం జరిగింది. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....ప్రస్తుత రోజుల్లో మొబైల్ ఫోన్ లేనిదే ఒక చిన్న లావాదేవీ కూడా చేయలేని, మన యొక్క విలువైన సమాచారం బ్యాంక్ అకౌంట్స్, పాస్ వర్డ్స్ వంటివి మొబైలో సేవ్ చేసి పెట్టుకుంటారని తెలిసిన నేరగాళ్లు మొబైల్ దొంగిలించి,వీక్ పాస్ వర్డ్స్ లను బ్రేక్ చేసి ఫోన్ పే,గూగుల్ పే తదితర మద్యమాల ద్వారా డబ్బులు కాజేస్తున్నారన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం మొబైల్ ఫోన్ మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారంతో సహ డబ్బులను కూడా కోల్పోవడం జరుగుతుందన్నారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే CEIR bþsÁ¼ýÙ ( https://www.ceir.gov.in ) నందు బ్లాక్ చేసి, సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు. జిల్లా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఎవరైనా సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ లను కొనుగోలు చేసినట్లైతే అట్టి షాప్ యజమాని నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.సెల్ ఫోన్ దొంగలు దొంగిలించిన ఫోన్ లను మొబైల్ షాప్ లలో అమ్ముతున్నారని, తక్కువ ధరకు వస్తుందని దొంగిలించబడిన ఫోన్ అని తెలియక కొనుగోలు చేసి అమాయక ప్రజలు మోసాలకు గురి అవుతున్నారని అన్నారు. ఎవరైన దొంగిలించబడిన ఫోన్ అని తెలిసి కూడా కొనుగోలు చేసినట్లైతే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా జిల్లాలో పోయిన మొబైల్ ఫోన్స్ రికవరీ చేసి బాధితులకు అప్పగించడంలో కృషి చేస్తున్న ఐ.టి కోర్ ఎస్.ఐ కిరణ్ కుమార్ ,కానిస్టేబుల్ రాజాతిరుమలేష్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.పోయిన మొబైల్ ఫోను మళ్లీ దొరకదనుకున్న మొబైల్ ఫోన్ జిల్లా పోలీసులు టెక్నాలజీ ఉపయోగించి ఫోన్ రికవరీ చేసి అందించినందుకు సంబంధిత బాధితులు జిల్లా ఎస్పీకి పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐటి కోర్ ఎస్.ఐ కిరణ్ కుమార్, ఆర్.ఐ యాదగిరి,కానిస్టేబుల్ రాజాతిరుమలేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన - జిల్లా ఎస్పీ మహేష్ బి గితే

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25**

పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు 163 దీఛీూా (సెక్షన్ 144) అమలు. ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల సందర్భంగా సిరిసిల్ల పట్టణ కేంద్రంలోని జూనియర్ కలశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడుతున్న తీరును సమీక్షించి, కేంద్రాల వద్ద విధుల్లో ఉన్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 16 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షలు సజావుగా,అవాంఛనీయ ఘటనలు లేకుండా జరగడానికి 163 దీఛీూా (సెక్షన్ 144) అమలులో ఉంటుందని స్పష్టం చేశారు.పరీక్షల సమయంలో కేంద్రాల పరిసర ప్రాంతాల్లో నిరంతర పెట్రోలింగ్ నిర్వహించాలని,ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు పరీక్షా కేంద్రాల వద్ద గుమికూడ కుండా చూడలన్నారు.పరీక్షా కేంద్రం నుండి 200 మీటర్ల పరిధిలో ఉన్న జిరాక్స్ సెంటర్లు ఉదయం 08:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు మూసి ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి నిబంధనలు కచ్చితంగా పాటించాలని విజ్ఞప్తి చేశారు.ఎస్పీ వెంట పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ సిబ్బంది ఉన్నారు.



## చిన్న కందుకూరులో టిఎక్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 25**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట మండలంలోని చిన్న కందుకూరు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో టీ.ఎక్స్ హాస్పిటల్ ఉప్పల్ వారి సహకారంతో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంపులో గ్రామంలోని వృద్ధులు మహిళలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. డాక్టర్లు పలువురికి టెస్టులు చేసి తగిన మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో చిన్న కందుకూరు గ్రామ సర్పంచ్ బొల్లారం లింగస్వామి,ఉప సర్పంచ్ కాటం.శ్రీకాంత్ మరియు వార్డు సభ్యులు, నమిలే జైపాల్,ఎర్ర ప్రసాద్, దొడ్డి వినయ్,ఎర్ర గౌరీ, గడ్డం కనకరాజు,ఎర్ర మల్లయ్య, దొడ్డి సంతోష,గడ్డం స్వాతి, ఎర్ర కవిత,మాజీ సర్పంచులు ఉపసర్పంచ్లు వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం నిర్వహించిన టిఎక్స్ హాస్పిటల్ బృందానికి, చిన్న కందుకూర్ గ్రామ పంచాయతీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.



## విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకే ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25**

మల్లారపు ప్రశాంత్ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బుధవారం రోజున భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలు దగ్గర పడుతున్న సందర్భంలో ప్రతి సంవత్సరం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు వార్షిక పరీక్షల కంటే ముందు విద్యార్థుల లోపల దాగి ఉన్న భయాన్ని పోగొట్టి వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు ఈ టాలెంట్ టెస్ట్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు నిరంతరం విద్యారంగ సమస్యలపై ఉద్యమాలు పోరాటాలు చేయడమే కాకుండా విద్యార్థుల కోసం వారి సృజనాత్మకతను వెలికి తీసేందుకు ప్రతి సంవత్సరం ఇలాంటి టాలెంట్ టెస్ట్ లు నిర్వహిస్తామని తెలిపారు ఇందులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు జిల్లా కేంద్రంలో అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల విద్యార్థులు దాదాపు 1000 మంది విద్యార్థులు ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ లో రాశారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కన్వీనర్ శ్రీరాముల సంజన , జిల్లా ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుమార్ జిల్లా కమిటీ సభ్యులు శివ నాయకులు మహేష్, నవీన్, రాకేష్, సాయి రామ్ తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ మొదటి రోజు పరీక్ష ప్రశాంతం.... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఇంటర్ మొదటి సంవత్సరం ద్వితీయ భాష పేపర్ -1 పరీక్షకు 17 వేల 667 మంది హాజరు

విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలి

**ఖమ్మం బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్) పిబ్రవరీ 25**

జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్ష మొదటి రోజు ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.జిల్లా కలెక్టర్, గాంధీచౌక్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసి, పరీక్ష జరుగుతున్న తీరు, పరీక్షా కేంద్రం నిర్వహణ విధానం, ప్రశ్నపత్రాల భద్రత, హాల్ టికెట్ల పరిశీలన ప్రక్రియలను ప్రత్యేకంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహిస్తూ, విద్యార్థు లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని అన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా విద్యార్థులకు చల్లని త్రాగునీరు సరఫరా చేయాలని, పరీక్ష కేంద్రానికి వచ్చే ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించాలని తెలిపారు. పరీక్షా గదుల్లో వెలుతురు, తాగునీరు, టాయిలెట్ నిర్వహణ సక్రమంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రంలోకి అనుమతించరాదని స్పష్టం చేశారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ సక్రమంగా కొనసాగాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని జిల్లా కలెక్టర్ దైర్యం చెప్పారు. పరీక్ష సిబ్బంది తమ విధులను నిబద్ధతతో, భాద్యతగా నిర్వహించాలని, ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. మొదటి రోజు ఇంటర్ మొదటి సంవత్సరం ద్వితీయ భాష పేపర్-1 పరీక్షకు జనరల్, ఒకేషనల్ కలిపి 18 వేల 258 మంది హాజరు కావాల్సి ఉండగా, పరీక్షకు 17 వేల 667 మంది హాజరు కాగా, 591 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారన్నారు. ఎక్కడా మాల్ ప్రాక్టీస్ నమోదు కాలేదని, మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని కలెక్టర్ వెల్లడించారు.జిల్లా కలెక్టర్ పరీక్షా కేంద్రం తనిఖీ సమయంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.






## సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు రైతులు దరఖాస్తు చేసుకోండి

వైరా మండల వ్యవసాయ అధికారి మాయన్ మంజు ఖాన్

**ఖమ్మం బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్) ఫిబ్రవరి 25**



సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు రైతులు దరఖాస్తు చేసుకోండి, మిషన్ ఆఫ్ అగ్రికల్చర్ మెకానిజషన్ పథకం కింద సబ్సిడీపై ప్రభుత్వం అందజేస్తుందని, అవసరమైన రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మాయన్ మంజు ఖాన్ తెలిపారు, ఈ పథకంలో సీడ్ కం పెట్టి డ్రిల్ 03, పవర్ విదర్ 04, కల్టివేటర్స్ ఎంబి ప్లావ్, కేజీ వీల్స్ రోటోపట్లర్, 56, బ్రష్ కట్టర్ ఒకటి, స్ట్రాబెల్లర్ 2, మీది సెల్లర్ ఒకటి, పథకంలో ఉన్నవి, ఎస్సీ ఎస్టీ చిన్న సన్నకారు రైతులకు 50 శాతం సబ్సిడీపై ఇతరులకు 40 శాతం సబ్సిడీపై అందజేస్తామని అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు, పట్టాదారు పాస్ బుక్ ఆధార్ కార్డ్, దరఖాస్తు ఫారం, పాస్ ఫోటో, ట్రాక్టర్ ఆర్ సి, ఐదు సెట్లు తీసుకొని దరఖాస్తు చేయాలని మార్చి రెండో తారీకు వరకు వైరా వ్యవసాయ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేయాలన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షల సరళిని పరిశీలించిన - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

**నేషనలిస్ట్ వాయిస్ ఆలేరు ఫిబ్రవరి 25**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆలేరు మండలం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాల మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆలేరు లో జరుగుతున్న ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్ష నిర్వహణను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సందర్శించి, ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు.విద్యార్థులు భయందోళన చెందకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్ష వ్రాయలన్నారు. విద్యార్థులు పరీక్షకు ఎంతమంది హాజరయ్యారని సంబంధిత అధికారిని అడిగి తెలుసుకున్నారు.పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు, తాగునీటి వసతి,మెడికల్ సిబ్బంది యొక్క పనితీరును పరిశీలించారు.ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా నిర్వహించి పరీక్ష పూర్తయిన వెంటనే జవాబు పత్రాలను పోలీస్ బందోబస్తు మధ్య నిర్దేశిత ప్రాంతాలకు తరలించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల హామీ నెరవేర్చిన కౌన్సిలర్

**కోరుట్ల, నేషనలిస్ట్ వాయిస్**

మున్సిపల్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పట్టణం లోని 11వ వార్డు కౌన్సిలర్ కస్తూరి లక్ష్మి నారాయణ తమ వార్డు లో జరిగిన వేముల మహేష్ -సరిత కూతురి వివాహ వేడుకలో పాల్గొని వధూ వరులను ఆశీర్వదించి మేన మామ కట్నంగా 5016రూపాయలు అందించారు. ఈ కార్యక్రమం లో గణేష్, సాయికృష్ణ, అనీల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## కులాల పేరుతో విభేదాలు రేకెత్తించొద్దు కమ్మ మహాజన సంఘం

**ఖమ్మం బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్) పిబ్రవరీ 25**

ఖమ్మం: భూదాన్ భూముల అంశంపై ఇటీవల జర్నలిస్టు రఘు కమ్మ సామాజిక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని చేసిన వ్యాఖ్యలు బాధాకరమని కమ్మ మహాజన సంఘం ఒక ప్రకటనలో తెలిపింది. వ్యక్తుల నిర్ణయాలు లేదా ప్రభుత్వ విధానాలపై విమర్శలు చేయడం ప్రజాస్వామ్య హక్కే అయినప్పటికీ, ఒక మొత్తం సామాజిక వర్గాన్ని ప్రస్తావిస్తూ సాధారణీకరణలు చేయడం సమాజంలో అనవసర విభేదాలకు దారితీస్తుందని సంఘం ఆవేదన వ్యక్తం చేసింది.భూదాన్ భూముల్లో అన్ని కులాలకు చెందిన ప్రజలు నివసిస్తున్న వాస్తవాన్ని పక్కనపెట్టి ఒకే వర్గాన్ని టార్గెట్ చేయడం సరైంది కాదని స్పష్టం చేసింది. జర్నలిస్టుగా నిష్పక్షపాత ధోరణి పాటించడం వృత్తి బాధ్యత అని పేర్కొంది. వ్యక్తిగత అభిప్రాయాలను సామాజిక వర్గాలపై మోపడం విలువలతో కూడిన జర్నలిజానికి విరుద్ధమని అభిప్రాయపడింది. ఖమ్మం జిల్లాలో కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో నడుస్తున్న హాస్టల్లో అన్ని కులాలకు చెందిన విద్యార్థులు చదువుతున్నారని, సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి మేలు చేస్తూ వస్తున్నామని వెల్లడించింది. ఇలాంటి సందర్భాల్లో ఒక వర్గాన్ని అపార్థంగా చిత్రీకరించడం తగదని పేర్కొంది.జర్నలిస్టు రఘు తన వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ, భవిష్యత్తులో కులాల పేరుతో విభేదాలు రేకెత్తించే విధంగా ఎవరూ వ్యాఖ్యలు చేయరాదని విజ్ఞప్తి చేసింది. అవసరమైతే సామాజిక వర్గ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా చేసిన వ్యాఖ్యలపై చట్టపరమైన చర్యలు తీసుకునే అంశాన్ని కూడా పరిశీలిస్తామని కమ్మ మహాజన సంఘం స్పష్టం చేసింది. కమ్మ మహాజన సంఘం, ఖమ్మం జిల్లా

# వట్టివాగు ప్రాజెక్టు డిజైన్ మార్పుపై రైతుల ఆగ్రహం

- పరిహారం లేకుండా భూముల స్వాధీనం ఆరోపణలు
- ప్రాజెక్టు స్థలాన్ని సందర్శించిన రేగా కాంతారావు
- ఇరిగేషన్ అధికారులతో చరవాణిలో మాట్లాడిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు
- రూ.18.06 కోట్ల వ్యయంతో ప్రారంభమైన ప్రాజెక్టు వివాదం
- రైతులకు తక్షణ పరిహారం చెల్లించాలని డిమాండ్
- భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలని హామీ
- సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమానికి సిద్ధమని హెచ్చరిక....

**నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 25, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం లో 2023 సంవత్సరంలో అప్పటి పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు రూ.18 కోట్ల 6 లక్షల వ్యయంతో కరకగూడెం మండలం గొడుగుబండ గ్రామం వద్ద వట్టివాగు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. రైతులు రెండు పంటలు పండించేలా, ఎండాకాలంలో కూడా సాగునీటి సమస్య లేకుండా ఉండాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును ప్రారంభించడం జరిగింది. స్థానిక రైతుల ఆశలు, ప్రాంతీయ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళిక రూపొందించబడిందని అప్పట్లో ఆయన పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం ప్రాజెక్టు డిజైన్‌లో మార్పులు చేసి రైతుల పొలాలను స్వాధీనం చేసుకుంటున్నారని, కానీ ఇప్పటివరకు వారికి ఒక్క రూపాయి పరిహారం కూడా చెల్లించలేదని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూములు కోల్పోయిన రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సరైన పరిహారం లేకపోవడం అన్యాయమని




వారు చెబుతున్నారు.ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు ఈరోజు స్థానిక రైతులతో కలిసి ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించారు. పనుల ప్రగతిని పరిశీలించి, డిజైన్ మార్పులపై రైతుల అభ్యంతరాలను తెలుసుకున్నారు. అనంతరం ఇరిగేషన్ అధికారులతో చరవాణి ద్వారా మాట్లాడి, రైతులకు తక్షణ పరిహారం చెల్లించాలని, సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల అనుమతి లేకుండా, సరైన పరిహారం లేకుండా భూములను స్వాధీనం చేసుకోవడం తగదని ఆయన స్పష్టం చేశారు. ప్రాజెక్టు పనులు వేగవంతంగా పూర్తి కావాలంటే ముందుగా రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. రైతుల హక్కులు కాపాడే వరకు తాను వారి పక్షాన నిలబడతానని హామీ ఇచ్చారు... ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ, మండల అధ్యక్షులు రావుల సోమయ్య. సీనియర్ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు....

## ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం కు ముఖ్య అతిథిగా .... బెల్లం....రామసహాయం

**ఖమ్మం బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్) పిబ్రవరీ 25**

తిరుమలయపాలెం మండల పరిధిలోని బచ్చోడ్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ న్యాయవాది రామసహాయం అరవింద్ రెడ్డి రామసహాయం హరిత రెడ్డి ఆధ్వర్యంలోబుధవారం ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశలు ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్ పాల్గొని రిబ్బన్ కట్ చేసి నూతన గృహ ప్రవేశాలు చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లిఖార్జున్. గ్రామస్తులు పాల్గొన్నారు





## రామన్నపేట నియోజవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో వివిధ గ్రామాల సర్పంచులకు సన్మానం

**నేషనలిస్ట్ వాయిస్ రామన్నపేట మండలం ఫిబ్రవరి 25**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలకు నూతనంగా ఎన్నికైన సర్పంచులైన నీర్నెముల సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి, బోగారం సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్, జనంపల్లి సర్పంచ్ బండ సరోజ అంజిరెడ్డి ,మునిపంపుల సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం, కుంకుడు పాముల సర్పంచ్ గొలుసుల సత్తయ్య , సూరారం సర్పంచ్ శ్రీనివాస్ లను రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది, ఈ సందర్భంగా నియోజకవర్గ సాధన సమితి గౌరవ అధ్యక్షులు రెబ్బసు రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర రమేష్ గౌడ్ లు మాట్లాడుతూ, రాబోయే రోజులలో రామన్నపేట అసెంబ్లీ కేంద్రంగా కావాలని మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు పూర్తిగా మద్దతు ఇయ్యాలని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామాలలో తీర్మానం చేసి పంపాలని, మండల పరిషత్ సమావేశంలో కూడా ఉద్యమాలు ఎక్కువ చేయాలని సాధన కమిటీ కోరడం జరిగింది... సన్మానం చేసిన వారిలో టీజేఎస్ మండల అధ్యక్షులు గడ్డం యాదగిరి టిడిపి మండల అధ్యక్షులు ఎండి ఫజల్ , కాంగ్రెస్ మండల నాయకులు కూనూరు కృష్ణ గౌడ్, బీఎస్పీ మండల అధ్యక్షులు నగరికంటి నరేష్ , సిపిఐ మండల నాయకులు శ్రీ రామోజీ నరసింహ చారి, పెండెం రవీందర్ గంగాపురం వెంకటయ్య ,ఎండి ఇమామ్ సాహెబ్, పోలగోని నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.



## అశ్వాపురం, మండలం గొల్లగూడెం పంచాయతీ లో 30 సంవత్సరాలుగా నివసిస్తున్న పేద కుటుంబాలకు ఖాళీ నోటీసులు పునరావాసం కల్పించాలని మాల మహానాడు డిమాండ్??

**నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 25, పినపాక ప్రతినిధి.**

అశ్వాపురం మండలం, గొల్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలో హెవీ వాటర్ ప్లాంట్ గోడకు ఆనుకుని గత 30 సంవత్సరాలుగా అనేక పేద కుటుంబాలు నివాసం ఉంటూ జీవనోపాధి కొనసాగిస్తున్నాయి. ఇటీవల ఈ కుటుంబాలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేయడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.దశాబ్దాలుగా అక్కడే నివసిస్తున్న ఈ కుటుంబాలు బలహీన వర్గాలకు చెందినవిగా ఉండి, వారికి ప్రత్యామ్నాయ నివాస సదుపాయం లేదు. ఆకస్మికంగా ఖాళీ చేయమని ఆదేశించడం వల్ల వారు నిరాశ్రయులయ్యే పరిస్థితి ఏర్పడిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై మాల మహానాడు జిల్లా కార్యదర్శి కాలవ సంసొన్ జిల్లా సహాయ కార్యదర్శి మేకల భాస్కర్ తీవ్రంగా స్పందిస్తూ, పేదల జీవన హక్కులను పరిరక్షించాలని ప్రభుత్వాన్ని కోరింది. పునరావాసం కల్పించకుండా ఖాళీ చేయించడం అన్యాయమని, వెంటనే బాధిత కుటుంబాలకు ఇళ్ల స్థలాలు లేదా శాశ్వత నివాస సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. అధికారులు మానవతా దృక్పథంతో స్పందించి, బాధితులకు న్యాయం చేయాలని మాల మహానాడు కోరుతోంది. లేకపోతే ఈ అంశంపై పెద్దఎత్తున ప్రజా ఆందోళనలు చేపడతామని సంస్థ ప్రతినిధులు హెచ్చరించారు.



## ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి పదంలో సర్వేపల్లి

### స్థానిక సర్పంచ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూర్ యం మండలం సర్వేపల్లి ఎన్నెన్నో ఏండ్ల తర్వాత అభివృద్ధి పదం వైపు హరిజనవాడ,బుధవారం సర్వేపల్లి గ్రామ సర్పంచ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ సర్వేపల్లి గ్రామాన్ని మండలంలో ఆదర్శ పోలింగ్ గ్రామమైన మన గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచుతానని మండలంలో ఆదర్శ గ్రామంగా తీర్చి దిగుతానని అన్నారు. ప్రతి బజారు,కు సిసి రోడ్లు వేస్తానని హామీ ఇచ్చారు. గెలవగానే సర్వేపల్లి మెయిన్ రోడ్డు దగ్గర నుండి స్ట్రీట్ లైట్స్ ద్వారా గ్రామానికి కొత్త వెలుగులు తెచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఏశ బోయిన వెంకటేష్,వార్డు మెంబర్లు,గ్రామశాఖ అధ్యక్షులు ఏశబడిన రవి, మచ్చ రామ్చందర్,ఏశ బోయిన స్వామి,బద్దుల యాదగిరి,మల్లెల సిద్ధులు, మచ్చ ఉమేష్,మచ్చ తిరుమలేష్,పంది పవన్, కారోబార్ పంది స్వామి తదితరులు పాల్గొన్నారు.




## 16వ వార్డులో పర్యటించిన మున్సిపల్ చైర్మన్, ప్రజల సమస్యలపై ప్రత్యేక అవగాహన

**ఖమ్మం బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్) పీబ్రవరీ 25**

కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో బుధవారం మున్సిపల్ చైర్మన్ దరావత్ మోహన్, స్థానిక కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు కలిసి విస్తృతంగా పర్యటించారు. వార్డు ప్రజలతో నేరుగా ముచ్చటిస్తూ, ప్రాంతీయ సమస్యలపై వివరంగా అడిగి తెలుసుకున్నారు. పర్యటనలో ముఖ్యంగా డ్రైనేజీ సమస్యలు, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన అంశాలు సహా పలు వినతులను స్వీకరించారు. సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటామని చైర్మన్ హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలు తెలుసుకోవడం, వాటికి వేగంగా స్పందించడం మున్సిపాలిటీ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరమ్మ, మున్సిపల్ మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు, వార్డు ఆఫీసర్ సరోజిని, నాయకులు ఉబ్బన వెంకటరత్నం, దామాల రాజు, ఉబ్బన దేవదాసుతో పాటు మున్సిపల్ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు





## మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డిని సన్మానించిన గుమ్మడి వెంగల్ రెడ్డి

**శంషాబాద్. ఫిబ్రవరి 25.నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ రాష్ట్ర హోం శాఖ మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని శంషాబాద్ మండలంలోని పెద్ద గోల్కొండ శ్రీ మంత్ర కన్వెన్షన్ మేనేజింగ్ డైరెక్టర్ గుమ్మడి వెంగల్ రెడ్డి శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు . ఇటీవల నూతనంగా ప్రారంభించిన మంత్ర కన్వెన్షన్ కు బుధవారం ఆమె విచ్చేశారు. కన్వెన్షన్ కు మొట్టమొదటి సారిగా విచ్చేసిన సబిత ఇంద్రారెడ్డిని సాదరంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. కన్వెన్షన్ లో అతిథులకు ఆధునిక ఆంగ్ల తో మెరుగైన ఆతిథ్యాన్ని అందించడంతోపాటు అందరికీ ఆహ్లాదాన్ని అందించే విధంగా ఉండాలని సబితా ఇంద్రారెడ్డి సూచించారు. యువకులు వ్యాపార రంగంలో రాణించడం ఎంతో సంతోషించ దగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్త రాజశేఖర్ రెడ్డి. పులిగిల్ల రమేష్ చారి తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ పేదల పక్షపాతి

### భూదాన్ భూములపై ప్రతిపక్షలు చేస్తున్న ప్రచారంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

**ఖమ్మం బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్) పిబ్రవరీ 25**





ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెలుగుమట్ల భూదాన్ భూములపై ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారం పై తీవ్ర స్థాయిలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మండిపడ్డారు..అక్కడ నిజంగా పేదలు ఉంటే ప్రభుత్వం వారికి న్యాయం చేస్తుందని ఆయన అన్నారు..తుమ్మల నాగేశ్వరరావు రాజకీయ జీవితంలో ఎక్కడైనా భూమి కబ్జా చేశారా అని బీ ఆర్ ఎస్ నాయకుల ను ప్రశ్నించారు.. ఇప్పుడు భూదాన్ భూములను ప్రభుత్వ పరంగా వినియోగిస్తుంది తప్ప ఏ ప్రయివేటు కంపెనీలకో ఒప్ప చెప్పడానికి కాదన్నారు..గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వం లో భూదాన్ భూముల ఆక్రమణ దారులను కాళీ చేయించడానికి ప్రయత్నం జరిగిందని..కోర్టు రెవెన్యూ అధికారులకు కాళీ చేయించే హక్కు లేదని తీర్పు ఇచ్చిందని ఆయన చెప్పారు.ఇప్పుడు సీసీఎల్ఏ వారు కోర్టు ఉత్తర్వులు ప్రకారం ఖాళీ చేయించారని ఆయన తెలిపారు..గతంలో అక్కడ నిర్మాణం చేసుకున్న ఓ పది మంది కోర్ట్ కు వెళ్ళినప్పుడు వారికి స్టే ఇచ్చిందని మిగతా వారికి ఇవ్వలేదని ఆయన అన్నారు.. కొంతమంది వ్యక్తులు దళారీలుగా మారి డబ్బులు తీసుకుని గుడిసెలు వేయించారని ఆయన మండిపడ్డారు..కోర్టు స్టే ఇచ్చిన 10 ఇళ్లను వదిలేసి మిగతా అక్రమనదారులను కాళీ చేయించడం జరిగిందని ఆయన చెప్పారు..భూదాన్ భూమి పంచాయతీ ఇప్పటిది కాదని గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వం నుంచి ఉందన్నారు.గత ప్రభుత్వం లో ఉన్న మంత్రి కూడా కాళీ చేయించే ప్రయత్నం చేసింది వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు.. బీ ఆర్ ఎస్ నాయకులు వాస్తవాలు తెలుసుకోకుండా రాజకీయం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు..మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీద బీ ఆర్ ఎస్ నాయకులు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని వాటిని పట్టించుకోవాల్సిన అవసరం తమకు లేదన్నారు..గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వం లో జరిగిన ప్రక్రియనే ఇప్పుడు జరుగుతుందన్నారు..ఖమ్మం నియోజకవర్గనికి సంబంధించిన వారు అక్కడ 40 మంది కూడా లేరన్నారు..నిజమైన పేదలను గుర్తించి వారికి తప్పకుండా న్యాయం చేస్తామని ఆయన తెలిపారు..భూదాన్ భూములకు వ్యవహారానికి సంబంధించి కేటీఆర్ వస్తున్నారని బి ఆర్ ఎస్ నాయకులు చెప్తున్నారని వారి మాటలు విని కేటీఆర్ వస్తే అబాసుపాలు అవుతారని ఆయన అన్నారు..ఈ కార్యక్రమంలో ఖమ్మం మేయర్ పూనకోల్లు నీరజ,డిసిసి మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు,ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పుచ్చలకాయల వీరభద్రం,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దోబ్బల సౌజన్య, బాలగంగాధర్ తిలక్,తదితరులు పాల్గొన్నారు..

# వెలుగుమట్ల బాధితులకు బాసటగా కేటీఆర్.. రేపు ఖమ్మం పర్యటన

ఖమ్మం వెలుగుమట్లలో ప్రభుత్వ విధ్వంసం.. బాధితులను
పరామర్శించనున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్
వెలుగుమట్ల బాధితులకు బాసటగా నిలవనున్న గులాబీ దళపతి
పేదల జీవించే హక్కును కాలరాస్తున్న రేవంత్ సర్కార్
కాంగ్రెస్ ఇందిరమ్మ రాజ్యంలో 'దమనకాండ'.
పేదల ఇళ్లపై బుల్డోజర్ల దాడి దుర్మార్గం..
ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్
తెలంగాణ భవన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం, ఖమ్మం

**ఖమ్మం బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్) పిబ్రవరీ 25**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 25 నెలల కాలంలో ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీపై బురద జల్లే కార్యక్రమానికి తెరలేపిందని బిఆర్ఎస్ నాయకత్వం తీవ్రంగా విమర్శించింది. గత పదేళ్ల కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని ధ్వంసం చేయడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోందని మండిపడింది. లగచర్లలో గిరిజన సోదరుల భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం లాక్కునేందుకు అర్ధరాత్రి పూట పోలీసులను, పారా మిలటరీ బలగాలను పంపి గర్భిణీలు, వృద్ధులని కూడా చూడకుండా విచక్షణారహితంగా దాడి చేసిన చరిత్ర ఈ ప్రభుత్వానిది. హైదరాబాద్‌లో హైడ్రా పేరుతో 40 ఏళ్లుగా నివసిస్తున్న పేదల ఇళ్లను కూల్చివేసి వారిని రోడ్డున పడేశారు. "రేవంత్ అంకుల్.. మంచి చేస్తారని ఓటు వేస్తే మా ఇళ్లు కూల్చారు" అని చిన్న పిల్లలు ఏడుస్తున్నా ఈ ప్రభుత్వానికి కనీసం జాలి కలగడం లేదని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న ఖమ్మం నడిబొడ్డున వెలుగుమట్ల గ్రామంలో జరిగిన ఘటన అత్యంత అమానుషం. భూదాన్ ట్రస్ట్ బోర్డు ద్వారా పట్టాలు పొంది, గత కొంతకాలంగా నివసిస్తున్న 1895 మంది పేద కుటుంబాలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. కోర్టులో స్టేటస్ కో (స్టేటస్ కేవీఓ) ఆర్డర్ ఉన్నప్పటికీ, వేల సంఖ్యలో పోలీసులను మోహరించి ఒక యుద్ధ




వాతావరణాన్ని సృష్టించారు. పత్రికా స్వేచ్ఛను హరించి, మీడియాను కూడా అనుమతించకుండా ఒక ఎన్‌కౌంటర్ సీన్‌ను తలపించేలా బుల్డోజర్లతో ఇళ్లను కూల్చివేయడం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటు. బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చేందుకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) గురువారం మధ్యాహ్నం 12:00 గంటలకు ఖమ్మం చేరుకోనున్నారు. వెలుగుమట్ల బాధితులను పరామర్శించి, ప్రభుత్వం చేసిన విధ్వంసాన్ని స్వయంగా పరిశీలిస్తారు. వెలుగుమట్ల బాధితులందరికీ తక్షణమే పునరావాసం కల్పించాలని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించాలని. మానవ హక్కుల ఉల్లంఘనపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నాం. రేపటి కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, నామా నాగేశ్వరరావు మరియు జిల్లా ముఖ్య నాయకులు పాల్గొంటారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని, బాధితులకు అండగా నిలవాలని పార్టీ తరపున విజ్ఞప్తి చేశారు. ఈ మీడియా సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, పగడాల నాగరాజు, భాషబోయిన వీరన్న, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషయ్య, బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బూల్, లీగల్ సెల్ బిచ్చాల తిరుమలరావు, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు తాజుద్దీన్, ఉద్యమకారులు పగడాల నరేందర్, నాయకులు తాతా ప్రసాద్, హనుమంతరావు, బలుసు మురళీకృష్ణ, మహమ్మద్ రఫీ, మంచా నాయక్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## రజక కుటుంబం పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ పసికందు మృతికి కారణమైన నిందితులను శిక్షించాలి

- ఖమ్మం బిజెపి టూ టౌన్ అధ్యక్షులు వెంకటనారాయణ

**ఖమ్మం బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్) పిబ్రవరీ 25**



నాగర్ కర్నూల్ జిల్లా కొమురెల్లి మల్లన్న జాతరలో రజక కుటుంబం పై జరిగిన దాడి, రెండు నెలల పసికందు మృతికి కారణ మైన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, ఖమ్మం బిజెపి టూ టౌన్ అధ్యక్షులు ధనియాకుల వెంకటనారాయణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..మల్లన్న దర్శనం కోసం వెళ్ళిన చాకలి చంద్రకళ కుటుంబాన్ని కులం పేరుతో దూషిస్తూ ఆలయంలోకి రానివ్వకుండా కొందరు అగ్రకుల వ్యక్తులు అడ్డుకున్నా రని మండిపడ్డారు. ఈ క్రమంలో జరిగిన తోపులాట, దాడిలో రెండు నెలల పసికందు ప్రాణాలు కోల్పోవడం పట్ల రాష్ట్ర వ్యాప్తంగా వ్యవస్థ లో నిరసనలు వ్యక్తమవుతున్నాయని చెప్పారు. బాధితులకు న్యాయం చేయాలని కోరారు. మల్లన్న దర్శనం కోసం వెళ్లిన చాకలి చంద్రకళ కు టుంబాన్ని అడ్డుకోవడం సభ్య సమాజం తలదించుకోవాల్సిన విషయ మని మండిపడ్డారు. కులం పేరుతో దూషిస్తూ, ఆలయంలోకి ప్రవేశం లేకుండా అడ్డుకోవడమే కాకుండా, ఎదురు తిరిగినందుకు కుటుంబం సభ్యులపై విచక్షణ రహితంగా దాడి చేయడం దుర్మార్గమని అన్నారు. ఈ దాడిలోనే రెండు నెలల పసికందు మరణించడం అత్యంత విషా దకరమని, దీనికి బాధ్యులైన వారిపై హత్య కేసు నమోదు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## ఖమ్మం నగరం లోని భూదాన్ భూముల వ్యవహారం లో నారా చంద్రబాబు నాయుడు పైతోలి వెలుగు జర్నలిస్ట్ రఘు మాటలను తీవ్రంగా ఖండిస్తున్నాము

తెలుగుదేశం పార్టీ జిల్లా అడహక్ కమిటీ సభ్యులు కొండబాల కరుణాకర్

**ఖమ్మం బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్) పిబ్రవరీ 25**



గత రెండు రోజులుగా వెలుగుమట్ల భూదాన్ భూముల్లో నివాసం వుంటున్న పేదల ఇండ్లను ఖాళీ చేయుంచే కార్యక్రమం జరుగుతా వున్నది.దానిని మేము ఖండిస్తున్నాము. కానీ జర్నలిస్ట్ రఘు మాట్లాడుతూ దాని వెనుక తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కి సంబందం వున్నది అని రఘు అనటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. ఇక్కడ ప్రభుత్వాన్ని నడుపుతున్నది కాంగ్రెస్ పార్టీ ఐతే చంద్రబాబు కి ఏమి సంబందం అని రఘుని మేము ప్రశ్నిస్తున్నాము. ఇక్కడ వున్న ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా ఆంధ్రప్రదేశ్ ని అభివృద్ధి పథంలో పలు విదేశీ కంపెనీలు తెచ్చే క్రమం లో క్షణం తీరిక లేకుండా వుంటున్నటువంటి మహానాయకుడిని విమర్శించటం వెనుక యవరు వున్నారో చెప్పాలని మేము రఘుని డిమాండ్ చేస్తున్నాం. హైదరాబాద్ సైబరాబాద్ ని అభివృద్ధి చేసి దేశ విదేశాల లో వున్న ఈ కంపెనీలు ఇతర పరిశ్రమలు తెచ్చి తెలంగాణ ను అభివృద్ధి చేసిన మా నాయకుడినా మీరు అనేది? మా నాయకుడు పేద ప్రజల గురించి వారి అభివృద్ధి గురించి ఆలోచించే నాయకుడు బడుగు బలహీన వర్గాల వారిని రాజకీయంగా నే కాక ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో అగ్రభాగాన నిలిపిన వ్యక్తని ప్రపంచ దేశాల ప్రజల మెప్పు పొందిన వ్యక్తినా మీరు విమర్శించేది? కులాల మధ్యన చిచ్చు పెట్టి యవరికి లాభం చేయాలని జర్నలిస్ట్ రఘు మాట్లాడుతున్నారు? జర్నలిస్ట్ లు అంటే మాకు మా నాయకుడికి అపారమైన గౌరవం వుంది, కానీ ఇలాంటి మాటలు మా నాయకుడి పేరు వాడటం దురదృష్టకరం. జర్నలిస్ట్ రఘు వెంటనే చంద్రబాబు నాయుడు పై మాట్లాడిన మాటలు వెనుకకు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

మొదటిపేజీ తరువాయి

## ఉదయ్‌పూర్‌లో విరోష్ పెళ్లిసందడి

ఈ నేపథ్యంలో ప్రముఖ వ్యాపారవేత్త ముఖేష్ అంబానీ కుటుంబం ఉదయ్‌పూర్‌కు చేరుకోవడంతో జోరుగా చర్చ మొదలైంది. ఆయనతో పాటు నీతా అంబానీ, కోకిలాబెన్ అంబానీ, ఆకాశ్ అంబానీ, శ్లోకా అంబానీ కూడా వచ్చినట్లు ప్రచారం సాగింది. దీంతో అంబానీ కుటుంబం విరోష్ వెడ్డింగ్‌కు హాజరవుతున్నారన్న వార్తలు వైరల్ అయ్యాయి. అయితే తాజా సమాచారం ప్రకారం అంబానీ కుటుంబం ఉదయ్‌పూర్ సందర్శనకు ఈ వివాహంతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టమైంది.

## అంగరంగ వైభవంగా విమాన రథోత్సవ కార్యక్రమం

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం ఫిబ్రవరి 25**

నల్గొండ జిల్లా చండూరు మండల కేంద్రంలో నిర్వహిస్తున్న శ్రీ మార్కండేశ్వర స్వామి ఉత్సవాల (జాతర)లో భాగంగా విద్యుత్ కాంతులతో ఆలయం దేదీప్యమానము గా వెలుగలు నింపాయి. బుధవారం విమాన రథోత్సవ కార్యక్రమం కనుల పండుగగా నిర్వహించడం జరిగింది.తెల్లవారుజాము నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవాలయంలో ప్రత్యేక పూజలు,హోమం నిర్వహించారు.భక్తి పారావశంతో రథోత్సవ కార్యక్రమం భక్తులు పాల్గొని రథం (తేరు) తాళ్ళతో లాగుతూ ఓం నమశ్శివాయ అంటూ రథానీ ముందుకు లాగారు.మహిళల భక్తులు హారతులతో వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమం దేవాలయ కమిటీ సభ్యులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రణాళిక ప్రకారం రోడ్డు భద్రతా చర్యలు అమలు చేయాలి - అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

- రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం

- హాజరైన అదనపు ఎస్పీ చంద్రయ్య, వివిధ శాఖల అధికారులు

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25**

ప్రణాళిక ప్రకారం రోడ్డు భద్రతా చర్యలు అమలు చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. రోడ్డు సేఫ్టీ కమిటీ సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం ఆర్ అండ్ బీ, నేషనల్ హైవేస్, పీ ఆర్, పోలీస్, ట్రాన్స్ పోర్ట్, వైద్య, ఎక్సైజ్, విద్య, ఆర్టీసీ తదితర శాఖల అధికారులతో రోడ్డు సేఫ్టీ కమిటీ సమీక్ష సమావేశం అదనపు కలెక్టర్ నిర్వహించారు. ముందుగా గతనెలలో నిర్వహించిన రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం సందర్భంగా చర్చించిన అంశాలపై సమీక్ష చేశారు. రవాణా, ఆర్ అండ్ బీ, నేషనల్ హైవేస్, పోలీస్ శాఖ సంయుక్తంగా చేసిన సర్వే వివరాలపై ఆరా తీశారు.వివిధ ప్రధాన రహదారుల్లో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద రంబుల్ స్ట్రిప్స్, సోలార్ సిగ్నల్స్, సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని, రోడ్డు పైకి అడ్డుగా వచ్చిన చెట్ల కొమ్మలను తొలగించాలని సూచించారు. పలు జంక్షన్లు, రహదారుల్లో స్పీడ్ గన్స్, సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలని, ఇప్పటికే ఉన్న వాటిని మరోసారి పరిశీలించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని పెట్రోల్ బంక్ లలో కచ్చితంగా నో హెల్మెట్ నో పెట్రోల్ అమలు చేయాలని సూచించారు. పరిమితికి మించి విద్యార్థులను, ప్రయాణీకులను తరలిస్తున్న ఆటోలు, బస్సులను తనిఖీ చేయాలని, ఓవర్ లోడ్ తో వెళ్ళే సరుకు వాహనాలపై దృష్టి సారించాలని రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఆర్టీఏ సభ్యుడు సంగీతం శ్రీనాథ్, ఈఈ ఆర్ అండ్ బీ నరసింహాచారి, ఈఈ నేషనల్ హై వేస్ సురేష్ రాథోడ్, డీటీఓ లక్ష్మణ్, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, నేషనల్ హైవే డీఈ అన్నయ్య, ఆర్ అండ్ బీ డీఈ శాంతయ్య, డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, ఎక్సైజ్ అధికారి శ్రీనివాస్ రావు, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రాణాలను సైతం లెక్కచేయని దొంగల దురాగతాలు

**నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 25, పినపాక ప్రతినిధి.**

మణుగూరు:సమితి సింగారం గ్రామ పంచాయతీ వేంకటపతి నగర్ ప్రాంతంలోని కోడిపుంజుల వాగు ప్రక్కన గల వ్యవసాయ క్షేత్రంలోని రైతులు ఈ రోజు ఉదయం విద్యుత్ మోటార్లను ఆన్ చేద్దామని వెళ్లిన రైతులకి విద్యుత్ మోటర్లకి నిర్మించినటువంటి విద్యుత్ ట్రాన్స్ఫార్మరాన్ని గుర్తుతెలియని కొందరు దుండగులు కరెంట్ సరఫరాన్ని సైతం లెక్కచెయ్యకుండా కింద పడవేసి దానిలో గల రాగి, అల్యూమినియం వస్తువులని అపహరించారు అని గుర్తించడం జరిగింది, దీనితో నీళ్ళ సదుపాయం లేకుండా పంట పొలాలు ఎండిపోతున్నాయని రైతులు వాపోతున్నారు.. ఊరికి పక్కనే దొంగలకి అద్దు అదుపు లేకుండా పోయింది, ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి దొంగలని గుర్తించి రైతులకు న్యాయం చెయ్యాలని అదేవిధంగా పోలీసులు దీనిపై సమగ్ర విచారణ జరిపి మరల ఇలాంటి దొంగతనాలు జరగకుండా చూడాలని రైతులు కోరుకుంటున్నారు..



## రెండు నెలల పసి కూనను కాళ్ళతో తన్ని చంపిన అగ్రవర్ణ పెత్తందారులను వెంటనే అరెస్ట్ చేయాలి

కల్లూరి మల్లేశం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

**నేషనలిస్ట్ వాయిస్ ఆలేరు ఫిబ్రవరి 25**

నాగర్ కర్నూల్ జిల్లాలో కుమ్మెర మల్లన్న జాతరలో దళిత,రజక కుటుంబ వ్యక్తులను కులం పేరుతో దూషించి,తీవ్రంగా కొట్టి హింసించి,రెండు నెలల పసికూనను కాళ్ళతో తన్ని చంపిన అగ్రవర్ణ పెత్తందారీ దుర్మార్గులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని సిపిఎం. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలో కులదురహంకర దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా కల్లూరి మల్లేశం మాట్లాడుతూ,కుమ్మరెలో జరిగిన మల్లన్న జాతర లో దైవదర్శనానికి వచ్చిన,రజక కుటుంబానికి చెందిన గణేష్ మౌనిక దంపతులను ఆ గ్రామ సర్పంచ్ తుకారాం రెడ్డి, ఆయన అనుచరులు శ్రీనివాసరెడ్డి ఇతరులు అడ్డుకొని ఘర్షణకు దిగి గణేష్ పై దాడి చేసి దండం పెట్టిన,వేడుకొని వాళ్ల కళ్ళ దగ్గర రెండు నెలల చిన్న పాపను వాళ్ల కాళ్ల దగ్గర పెట్టిన కనకరించకుండా కాళ్లతో తన్ని పశువులగా ప్రవర్తించి కళ్ళతో తన్ని శిశువుని హత్య చేసిన దుండగులపై నేటికీ హత్యానేరం కేసు నమోదు చేయకపోవడం సిగ్గుచేటన్నారు.కేవలం బిఎన్ఎస్ 194 సెక్షన్ నమోదు చేయడం అంటే అనుమానాస్పద మృతిగా, ఆత్మహత్యగా కేసు నమోదు చేసి చేతులు దులుపుకోవడం హంతకులను కాపాడటమే నన్నారు.కుల దురహంకర హత్యలకు పాల్పడిన వారిని కటినంగా శిక్షించాలని లేని పక్షంలో సిపిఎం.ఆధ్వర్యంలో పోరాటాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం. జిల్లా కమిటి సభ్యులు ఎం ఏ.ఇక్బాల్,మండల కార్యదర్శి దూపాటి వెంకటేష్,సీనియర్ నాయకులు మొరిగాడి చంద్రశేఖర్,నాయకులు మొరిగాడి రమేష్,నల్లమాస తులసయ్య,వడ్డేమాని బాలరాజు,గనగాని మల్లేష్, కాసుల నరేష్,భాస్కర్, ఐలయ్య,అశోక్,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



## శంషాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని

- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ను కోరిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**శంషాబాద్. ఫిబ్రవరి 25. నేషనలిస్ట్ వాయిస్ .**



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ పరిధిలోని శంషాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా మార్చాలని కోరుతూ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మ ను కోరారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ను బుధవారం ప్రత్యేకంగా కలిశారు . ఈ సందర్భంగా శంషాబాద్ డివిజన్ పరిధిలోని ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని, అక్కడ ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (గ్రాంజ) 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని కోరుతూ మంత్రికి వినతిపత్రం సమర్పించారు. శంషాబాద్ లో అంతర్జాతీయ విమానాశ్రయం ఉండడంతో పరిసర ప్రాంతాల్లో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వైద్య సదుపాయాలు మెరుగుపరచాల్సిన అవసరం ఉందని ప్రకాష్ గౌడ్ మంత్రికి వివరించారు.ప్రస్తుతం ఉన్న పీహెచ్ సి పరిమిత సదుపాయాలతో ఉన్నందున, స్థానిక ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని, దీనిని మారుస్తే పేద ప్రజలకు మెరుగైన వైద్యం చేరువవుతుందని వివరించారు. ఎమ్మెల్యే విజ్ఞప్తిపై మంత్రి దామోదర రాజనర్సింహ సానుకూలంగా స్పందించారు. ఈ ప్రతిపాదనను పరిశీలించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన నిధులు మంజూరు చేసేందుకు ఆసుపత్రి స్థాయిని పెంచేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# ప్రత్యామ్నాయం చూపకుండా పేదల ఇళ్ల కూల్చివేత దారుణం

## - బాధితులకు బీజేపీ అండగా ఉంటుంది - బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు

**ఖమ్మం, బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్) ఫిబ్రవరి 25.**

పేదల సంక్షేమమే ధ్యేయమని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వ అసలు స్వరూపం ఖమ్మం నగరంలో బయటపడిందని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అన్నారు. ఖమ్మం అంబేద్కర్ భవనంలో తలదాచుకుంటున్న భూదాన్ నిర్వాసితులను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు కలసి పరామర్శించారు. వారి దీనస్థితిని చూసి చలించిపోయిన నాయకులు , బాధితుల బాధలను అడిగి తెలుసుకున్నారు. నిరుపేదలను ఇలా అర్థాంతరంగా గెంటివేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ కష్టకాలంలో భారతీయ జనతా పార్టీ వారికి పూర్తి అండగా ఉంటుందని, ఎవరూ అధైర్యపడవద్దని ఆయన బాధితులకు కొండంత భరోసా కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గూడు లేని నిరుపేదలు గత 14 సంవత్సరాలుగా భూదాన్ కాలనీలో నివాసం ఉంటున్న ఇళ్లను, వారికి ఎలాంటి ప్రత్యామ్నాయం చూపకుండా రాత్రికి రాత్రే అధికారులు నిర్దాక్షిణ్యంగా కూల్చివేయడం దారుణమైన విషయం అన్నారు. కారుణ్యం లేకుండా చేసిన ఈ అమానుష చర్యతో పసిపిల్లలు, వృద్ధులతో సహా వందలాది మంది అభాగ్యులు కట్టుబట్టలతో రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.

పద్నాలుగేళ్లుగా ఒకే చోట స్థిరపడి, రోజువారీ కూలి చేసుకుంటూ బతుకుతున్న వారిని కనీస మానవత్వం లేకుండా ఎలా గెంటివేస్తారని ఆయన ప్రశ్నించారు. పేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వాల్సిన ప్రభుత్వమే, ఉన్న ఆ కాస్త గూడును లాక్కోవడం దారుణమన్నారు. ఆక్రమణల పేరుతో ఇళ్లు కూల్చేముందు వారికి కనీస పునరావాసం కల్పించాలన్న సోయి అధికారులకు లేకపోవడం సిగ్గుచేటన్నారు. నిరాశ్రయులైన కుటుంబాలకు తక్షణమే ఆహారం, మందులు వంటి కనీస సదుపాయాలు కల్పించడంతో పాటు, ఏమాత్రం జాప్యం చేయకుండా అసలైన నిరుపేదలకు పక్కా గృహాలు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇళ్ల కేటాయింపుల్లో ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా, వాస్తవంగా ఇళ్లు కోల్పోయిన అసలైన పేదలందరికీ వంద శాతం న్యాయం జరిగేలా పారదర్శకంగా వ్యవహరించాలని ప్రభుత్వానికి సూచించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నున్నా రవికుమార్, గుత్తా వెంకటేశ్వర్లు, నాయుడు రాఘవరావు, వీరవల్లి రాజేష్, వీరంరాజు, విజయరాజు, గడిల నరేష్ , వాకదాని రామకృష్ణ , శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# దశదిన కార్యక్రమంలో పాల్గొనీ నివాళులర్పించిన గుంటుపల్లి శ్రీనివాస్

**ఖమ్మం బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్) పిబ్రవరీ 25**

ఆర్టిఓ ఆఫీస్ లో పనిచేస్తూ ఇటీవల అకాల మృతి చెందిన మన్నే సుధాకర్ దశ, దినఖర్మ కార్యక్రమంలో పాల్గొని నివాళులార్పిస్తున్న టీ ఎన్జీ ఓ స్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి జడ్ ఎస్ జయపాల్, జిల్లా సహాయ కార్యదర్శి తాళ్లూరి శ్రీకాంత్ తదితరులు..



# డాక్టర్ కాపా చంద్రకళ మురళి సన్మానించిన టీడీపీ శ్రేణులు

**ఖమ్మం పిబ్రవరి 26, నేషనలిస్ట్ వాయిస్**

వైరా మున్సిపల్ చైయిర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ ని మరియు డాక్టర్ మురళీకృష్ణ ని సన్మానించిన వైరా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కిలారు సురేంద్ర మరియు తెలుగుదేశం నాయకులు చావా కాంతారావు, మందడపు వాసు, పమ్మి అర్జున్, మేదరమెట్ల పూర్ణ చంద్ర రావు



# కట్టు మల్లారం పోడు భూమి సమస్యపై ఎమ్మెల్యే పాయం ప్రత్యేక సమావేశం

**నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 25, పినపాక ప్రతినిధి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం,కట్టు మల్లారం గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న పోడు భూమి సమస్యపై బుధవారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక సమావేశం నిర్వహించారు...గ్రామ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఫారెస్ట్ అధికారులను క్యాంపు కార్యాలయానికి పిలిపించి సమస్యను సమగ్రంగా చర్చించారు...గ్రామ ప్రజలకు న్యాయం జరిగేలా చట్టపరమైన పరిధిలో పరిష్కారం కనుగొనేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు...ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు, గ్రామ సర్పంచ్ జిగిడి ప్రసాద్ , కుంజా వీరభద్రం , కొర్సా చంద్రయ్య , కొర్సా వెంకటేశ్ , కుంజా ప్రసాద్ , మడకం లక్ష్మయ్య మరియు గ్రామ ప్రతినిధులు పాల్గొన్నారు...గ్రామ ప్రజల హక్కులు పరిరక్షించేందుకు తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామ ప్రజలు తమ సమస్యపై స్పందించి చొరవ చూపిన ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రకృతి వ్యవసాయంలో చిగురుపాటి భద్రయ్య కు రైతు రత్న అవార్డు

## ప్రత్యేకంగా అభినందించిన ఎమ్మెల్యే పాయం

**నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 25, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలానికి చెందిన రైతు... చిగురుపాటి భద్రయ్య కు ప్రకృతి వ్యవసాయంతో రాష్ట్ర గౌరవం దక్కింది...ప్రకృతి వ్యవసాయ పద్దతిలో వరి పంటను సాగు చేసి, రాష్ట్ర స్థాయి ప్రతిష్టాత్మక మైన స్టేట్ రైతు రత్న అవార్డును అందుకోవడం పట్ల బుధవారం పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు, మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, ప్రజాభవన్ లో చిగురుపాటి భద్రయ్య ను శాలువాతో ఘనంగా సన్మానించి,అభినందనలు తెలియజేసారు... ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ... ప్రకృతి వ్యవసాయం రైతుల ఖర్చులను తగ్గిస్తూ, ఆరోగ్యకరమైన పంటల ఉత్పత్తికి దోహదపడుతుందని పేర్కొన్నారు... అలాగే ప్రకృతి సేద్యం పర్యావరణ పరిరక్షణ కు తోడ్పడటంతో పాటు రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు... ఈ కార్యక్రమంలో... సమితిసింగారం ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, కరకగూడెం మండల అధ్యక్షులు ఇక్బాల్ హుస్సేన్ , స్థానిక నాయకులు, రైతు సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# కట్టుదిట్టమైన భద్రత నడుమ ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం

**నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 25, పినపాక ప్రతినిధి.**

అశ్వాపురం: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు బుధవారం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య ప్రారంభమయ్యాయి. పరీక్షా కేంద్రం వద్ద అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయగా, విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే కేంద్రాల్లోకి అనుమతించారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు వంటి నిషేధిత వస్తువులు తీసుకురావద్దని అధికారులు ముందుగానే హెచ్చరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహిస్తున్నారు.పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సాగేందుకు విద్యాశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.







# పసికందును తొక్కి చంపిన వారిని కఠినంగా శిక్షించాలి

## - మాల జన సమితి పినపాక నియోజకవర్గం అధ్యక్షుడు చెట్టి సురేష్

**నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 25, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ఆశ్వాపురంలో ముఖ్య కార్యకర్తలు సమావేశం జరిగింది నాగర్ కర్నూల్ జిల్లాలో కుమ్మెర జాతరలో దైవ దర్శనానికి వచ్చిన వారిని కులం పేరుతో దూషించి బండ బూతులు తిడుతూ అగ్రకులాల ఆధిపత్యాన్ని చలయించి విచక్షణ రహితంగా కొట్టి, పసికందు ప్రాణం తీసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మాల జేఏసి తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు,దళిత కోడలును తెచ్చుకున్నందుకు సామాజిక బహిష్కరణ దాడులు గుడిలోకి రావాలంటే డబ్బులు కట్టాలంటూ అగ్రకులాల పెద్దలు అడిగారు... ఎందుకు డబ్బు చెల్లించాలని ప్రశ్నించినందుకు ముకుమ్మడి దాడి చేశారు,కాపాడమని కనికరించమని వేడుకున్న కనికరం లేకుండా రెండు నెలల చిన్నారిని కాలితో తొక్కినారు ఆ పసికందు ఆస్పత్రిలో మూడు రోజులు పాటు విలవిలలాడి కన్ను మూసింది ఎవరైతే అగ్రకులాల పెత్తందారులు దైవ దర్శనానికి వచ్చిన వారిపై దాడి చేసిన దోషును ఒక్కరిని కూడా వదలకుండా చట్టపరమైన చర్యలు తీసుకోని రిమాండ్ చేయాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు... అగ్రకుల పెత్తందార్ల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వం తక్షణమే వారిపై కఠిన నిర్ణయం తీసుకోవాలని మాల జేసి నాయకులు కోరారు.. ఈ కార్యక్రమంలో రావుల వెంకటేశ్వర్లు. జూపల్లి ధృవకుమార్ చెట్టి మనోజ్ తదితరులు పాల్గొన్నారు



# వికలాంగుల పెన్షన్ 6000 కు పెంచాలి

బడ్జెట్లో వికలాంగుల సంక్షేమానికి 5% శాతం నిధులు కేటాయించాలి

జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సురుపంగ ప్రకాష్,వనం ఉపేందర్ డిమాండ్

ఎన్ పి ఆర్ డి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా

ఏవో జగన్మోహన్ కి వినతిపత్రం అందజేత

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 25**


యాదాద్రి భువనగిరి జిల్లా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి స్వరూపంగా ప్రకాష్ వనం ఉపేందర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వికలాంగుల పెన్షన్ 6000 ఇస్తామని రెండు సంవత్సరాలు కావస్తున్న ఇంతవరకు పెన్షన్ గురించి ఆలోచన చేయకపోవడం వికలాంగుల పక్షాన వాళ్లకు ఉన్న వివక్ష తెలియ వస్తుంది. వికలాంగుల పెన్షన్ 6000 పెంచకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడుతామని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వికలాంగుల పరిరక్షణ చట్టం 2016 అమలు చేసి వికలాంగులకు సంక్షేమ పథకాలలో అదేవిధంగా రాష్ట్ర బడ్జెట్లో ఐదు శాతం నిధులు కేటాయించాలని మాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి ఆమె పథకాన్ని యధావిధిగా ఉంచాలని విబి.జి.రామ్ జీ స్కీమును రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా వికలాంగులకు అందిస్తున్న సహాయ పరికరాల యందు నోటరీ అబ్డేవిట్ రద్దు చేయాలని ఈ సందర్భంగా గుర్తు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లేపల్లి స్వామి, ఉపాధ్యక్షులు శ్యాంసుందర్ జిల్లా నాయకులు కీసర వెంకటరెడ్డి,గొడుగు దాసు, నాగు నరసింహ,పున్న శ్రీధర్, శివగల రాములు,ఏషాల గోపి, పర్వతం సాలమ్మ,గర్దాసు సత్తయ్య,యాట చందు, హరిబాబు,మంచాల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# బాబీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 25**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూర్(యం)మండల కేంద్రంలో బుధవారం బాబీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక చేయూత అందరూ బాగుండాలి అందులో మేముండాలి"అనే ఆలోచన నుండి స్థాపించబడినది "బాబీ ఫౌండేషన్ సంస్థ"భాభి ఫౌండేషన్ సంస్థ అధ్వర్యంలో ఇందిరా నగర్ కాలనీలో గట్టు బిక్షపతి స్వర్గస్థులైనందున భాభి ఫౌండేషన్ సంస్థ చైర్మన్ కూరెళ్ల అనిత 12వ,వార్డు మెంబర్ కూరెళ్ళ అనిల్ వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలుపుతూ 5000/-రూ.లు ఆర్థిక సహాయం చెశారు.ఏ కష్టం వచ్చిన భాభి ఫౌండేషన్ సంస్థ తరపున మెము అండగా ఉంటామని భరోసానిచ్చారు,ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామశాక అధ్యక్షులు పోతగాని మల్లేష్,బాబీ ఫౌండేషన్ కోఆర్డినేటర్ ఉగ్గె నరేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగారపు చంద్రయ్య,ఎం డి జంగీర్,గట్టు ఎల్లయ్య,గట్టు శ్రీరాములు, గట్టు శేఖర్ గట్టు శాంతి, వేముల అశోక్,డబ్బేటి లక్ష్మణ్,కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు, బద్దల వెంకటేష్ కొంగరి విద్యాసాగర్,వేముల సురేష్,బొడ్డు ప్రభాకర్,గట్టు సునిల్,వేముల గణేష్, వేముల నవీన్,ఇశీజమూరి నరసింహ,కొండపల్లి అబ్బాసాయిలు,గట్టు నర్సింహ.గంగారపు రాజు, అర్జున్,గట్టు యాదయ్య,దుర్గా ప్రసాద్, అజయ్,తనుష్ తదితరులు పాల్గొన్నారు.





# రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి సంక్షేమ పథకం ప్రతి పేదవాడికి అందాలి!!

## రాష్ట్ర ఆబ్కారి. టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు!!

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టే సంక్షేమ పథకాలు సక్రమంగా అమలవుతూ, ప్రతి అర్హుడికి లాభం చేకూరేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కొల్లాపూర్ నియోజకవర్గం పరిధి వీపన్ గండ్ల మండలానికి సంబందించిన రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖలపై జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఇందిరమ్మ ఇల్లు పథకం కింద ఇల్లు మంజూరు అయినప్పటికీ నిర్మాణ పనులు ప్రారంభించని లబ్ధిదారులను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణం ప్రారంభించక పోవడానికి గల కారణాలను వ్యక్తిగతంగా తెలుసుకుని తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇళ్ల నిర్మాణం ఆలస్యం అవుతున్నట్లయితే, స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు కల్పించి వారికి సహకరించాలని మంత్రి స్పష్టం చేశారు. లబ్ధిదారులు అధిక వడ్డీ రుణాలు లేదా అప్పులు చేయకుండా అధికారులు అవగాహన కల్పించాలని చెప్పారు.ప్రభుత్వం నిర్దేశించిన నమూనా ప్రకారం, ప్రభుత్వం నిర్ణయించిన ఆర్థిక సహాయంతోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పథకం సక్రమంగా అమలవుతూ ప్రతి అర్హుడికి లాభం చేకూరేలా చర్యలు



తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా వీపనగండ్ల మండల పరిధిలో ఆయా గ్రామాల్లో రైతుల భూ సమస్యల పైన వచ్చిన అర్జీలపై మంత్రి సమీక్షించారు. వీపనగండ్ల గ్రామానికి సంబంధించి సర్వే నెంబర్లు 389, 399,400,588,589లలో రెండు వర్గాల మధ్య ఉన్న భూ సమస్యను వెరిఫై చేసి పరిష్కరించి న్యాయం చేయాల్సిందిగా అధికారులకు సూచించారు. దాంతోపాటుగా మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి రైతులు పెట్టుకున్న భూ సమస్యలకు సంబంధించిన అర్జీలను సత్వరం పరిష్కరించి న్యాయం చేకూర్చాలన్నారు. రైతులు ప్రజల అర్జీలకు సంబంధిత అధికారులు జవాబుదారీతనంతో బదులు ఇవ్వాలని తెలియజేశారు. రైతులపై ఫిర్యాదులపై తహసిల్దార్లు క్షేత్రస్థాయికి వెళ్లి వెరిఫై చేసి సమస్య పరిష్కారం దిశగా మార్గం చూపాలన్నారు. రాబోయే 15 రోజుల్లో రైతుల అర్జీలు అన్నిటిని





పరిష్కరించాలని ఆదేశించారు. అధికారులు ఏ స్థాయి వారైనా సరే చట్ట విరుద్ధంగా పనిచేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, వనపర్తి మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, ఇతర అధికారులు, వీపనగండ్ల మండల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్,ఉప సర్పంచులను శాలువాతో సన్మానించిన ఆశా వర్కర్లు

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ ,ఫిబ్రవరి 25.**

బయ్యారం గ్రామపంచాయతీ సర్పంచ్, గుగులోత్ శాంతి కిషన్ నాయక్, ఉపసర్పంచ్ ఎనుగుల ఉమా లను శాలువాతో సన్మానించిన ఆశా వర్కర్లు.బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో గల సమస్యల్ని సర్పంచ్ కీ వివరస్తూ గ్రామంలో కొంతమంది ఇంట్లో వాడుకున్న నీటిని రోడ్డు మీదకు వదలడం వల్ల దోమల పెరిగిపోయి అనారోగ్య సమస్యలు వస్తున్నాయని,వర్షాకాలం వచ్చే లోపు ప్రతి ఒక్కరు ఇండ్లలో ఇంకుడు గుంతలు ఏర్పర్చుకునే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని సర్పంచ్ శాంతి ని కోరారు.ఈ సందర్భంగా సర్పంచ్ శాంతి మాట్లాడుతూ పంచాయతీలో అన్ని వార్డులలో గెలిచిన వార్డు సభ్యుల సహకారంతో ప్రజలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం.భూలి,భాగ్య,ఆశావర్కర్లు, చేపూరి కళావతి,మాధవిలత, ఉమారాణి, నాగమణి, అంజమ్మ,లక్ష్మి,పద్మా తదితరులు పాల్గొన్నారు.



# బొల్లారం ప్రభుత్వ భూములపై అక్రమ నిర్మాణాలు కూల్చివేత

## సర్వే నంబర్ 284, 243లో దురాక్రమణకారులపై కేసులు

**జిన్నారం/ నేషనలిస్ట్ వాయిస్ : ఫిబ్రవరి 25 :**

జిహెచ్ఎంసి బొల్లారం డివిజన్ పరిధిలో సర్వే నంబర్ 284 & 243లోని ప్రభుత్వ భూమిని దురాక్రమణ చేసి నిర్మించిన అక్రమ నిర్మాణాలను డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు టి పి డి ఓ శ్రీ రోహన్ ఠాకూర్ నేతృత్వంలో కూల్చివేశారు. గతంలో కూడా ఇదే స్థలాల్లో దురాక్రమణకు పాల్పడి నిర్మించిన అక్రమ నిర్మాణాలను కూల్చివేసినప్పటికీ, మళ్లీ దురాక్రమణ చేయడంతో ఈ చర్య తీసుకున్నారు.

**దురాక్రమణకారులపై క్రిమినల్ కేసులు నమోదు**

దురాక్రమణకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేశామని డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ తెలిపారు. ప్రస్తుతం అదే స్థలంలో మళ్లీ దురాక్రమణకు పాల్పడిన వారిని గుర్తించి, క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ పవన్ కుమార్ స్పష్టం చేశారు.

**సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు భూములు స్వాధీనం**

ప్రభుత్వ భూములను పరిరక్షించి సద్వినియోగం చేయడానికి రెవెన్యూ అధికారులు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు స్వాధీనం పరిచారని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ టి. నర్సింహులు, పోలీసు ఇన్స్పెక్టర్ కిష్టారెడ్డి, పోలీసు సిబ్బంది, చైన్‌మ్యాన్ నవీన్, అలీ తదితర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# బిహెచ్ఎల్‌లో తోట వెంకటస్వామి పదవీవిరమణ సన్మాన కార్యక్రమం

**రామచంద్రాపురం/ నేషనలిస్ట్ వాయిస్**

బిహెచ్ఎల్ హెచ్ఆర్‌డీసీ లో అదనపు ఇంజనీర్‌గా దీర్ఘకాలం పాటు సేవలందించిన తోట వెంకటస్వామి పదవీవిరమణ సందర్భంగా హెచ్ఆర్‌డీసీ కార్యాలయంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బంధుమిత్రులు, సహచరులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై వెంకటస్వామిపద్మావతి దంపతులను అభినందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉద్యోగ జీవితాన్ని అంకితభావంతో పూర్తి చేసి కొత్త జీవన ప్రయాణాన్ని ప్రారంభిస్తున్న వెంకటస్వామి సేవలను స్మరించుకున్నారు. భెల్ సంస్థ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. అనంతరం దంపతులకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో చెన్నం మధుశ్రీవాణి, తోట కార్తీక్‌అలేఖ్య కుటుంబ సభ్యులతో కలిసి అతిథులను ఆత్మీయంగా ఆహ్వానించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మనవళ్లు మనవరాళ్లు పాల్గొని ఆనందాన్ని మరింత రెట్టింపు చేశారు.




# హలో ఆదివాసి ఛలో గుండాల ఆదివాసి మహిళా రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి

## - అశ్వాపురం తుడుందెబ్బ మండల అధ్యక్షులు తెల్లం శ్రీను

**నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 25, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలో ఆదివాసి భవన్ వేదికగా అశ్వాపురం మండల ఆదివాసి తుడుం దెబ్బ అధ్యక్షులు తెల్లం శ్రీను ఆధ్వర్యంలో ఆదివాసి మహిళా రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ప్రచార పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి తంగేళ్ల భద్రయ్య మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఐక్యరాజ్యసమితి ఆదివాసీ మహిళల కోసం అంతర్జాతీయ సదస్సు ఏర్పాటు చేయడం. భారత రాజ్యాంగంలో వివిధ రకాల నిబంధనల ద్వారా స్త్రీలకు కొన్ని హక్కులు ప్రసాదించబడ్డాయి మరో ప్రక్క భారత రాజ్యాంగం ఆడ మగా సమానత్వాన్ని ప్రాథమిక హక్కుగా గుర్తించింది ఏజెన్సీ ప్రాంతాల్లో వేల సంవత్సరాలుగా వస్తున్న పాతకాలపు ఆలోచనల వల్ల కొడుకులు కూతుళ్ల మధ్య తేడాలు చూపిస్తున్నారు ఆడపిల్లలు పెళ్లి అయిన తర్వాత అత్తారింటికి వెళ్తారని కొడుకులైతే వంశం పేరు నిలబడతారని సంపాదించిన ఆస్తికి వారసులు అవుతారని వృద్ధాప్యంలో బాధ్యత సేపడతారని చచ్చిన తర్వాత అంత్యక్రియలు నిర్వహిస్తారు అన్న పాతకాలపు విశ్వాసం తల్లిదండ్రులలో నరనరాన జీవించుకున్నది ఆడపిల్లల విద్య బుద్ధులపై ఖర్చు పెడితే దండగని మహిళలను రెండవ తరగతి మనిషిగా చూస్తూ తల్లిదండ్రులు ఆడపిల్లలను ప్రాథమిక విద్య వరకు చదివించి చదువు మాన్పిస్తున్నారు మగవారితో సమానంగా పోడు కొట్టడం వరి నాట్లు వేయడం కలుపు తీయడం కోతలు కోయడం మిర్చి తోట పనులకు వెళ్లడం వివిధ రకాల వ్యవసాయ పనులు చేయించడం ఉపాధి హామీకి పనికి పంపడం అన్ని రకాల పనులను చేయిస్తున్నారు బాల్య దశలోనే పెళ్లి చేసే అత్తవారింటికి పంపించడం జరుగుతున్నది అని మాట్లాడారు తుడుం దెబ్బ మండల అధ్యక్షులు తెల్లం శ్రీను మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసి సమాజంలో ఉన్న ఇన్ని సమస్యలను రుగ్మతలను తొలగించాలంటే ఆదివాసి మహిళలు సంఘటితమై చైతన్య శక్తిగా ఎదిగి ఆదివాసి సమాజాన్ని మార్చవలసిన అవసరం ఉన్నదని అశ్వాపురం ఆదివాసీ మహిళా శక్తులకి ఈ ప్రకటన ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండలంలోని ఆదివాసి పెద్దలు బోడిక వెంకటేశ్వర్లు, మాడే కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ బట్ట సత్యనారాయణ, ఆదివాసి జేఏసీ మండల అధ్యక్షులు కల్లూరి నరసింహారావు ఉపాధ్యక్షులు తో కలచంద్రశేఖర్ జేఏసీ సభ్యులు చింత వెంకటేశ్వర్లు చాప ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# తహసిల్దార్ ను నియమించాలని వినతి

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 25 నేషనలిస్ట్ వాయిస్**

తెలకపల్లి మండలానికి నూతన తాసిల్దార్ ను నియమించాలని కోరుతూ బుధవారం మండల ప్రజలు, మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయానికి చేరుకుని మండల రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలకపల్లి గ్రామపంచాయతీ 10వ వార్డు సభ్యులు కొమ్ము రాకేష్ మాట్లాడుతూ మాజీ తాసిల్దార్ జాకీర్ హుస్సేన్ పదవి విరమణ పొంది దాదాపు నెలరోజులు అవుతున్న ఇప్పటివరకు తాసిల్దార్ కార్యాలయానికి ఆయన స్థానంలో నూతన తాసిల్దార్ ను నియమించకపోవడం వల్ల తెలకపల్లి మండల ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. భూములు రిజిస్ట్రేషన్ కాక, తెలకపల్లి మండల ప్రజలు చెప్పులు అరిగేలా తిరుగుతున్నారని వాపోయారు. వెంటనే నూతన తాసిల్దారును కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రెడ్డపాకుల శివశంకర్, బండారు సంపత్ కుమార్, శ్రీను, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాధికారంతోనే యాదవుల సమస్యలకు పరిష్కారం

## - ఈనెల 28న దక్షిణ భారత యాదవ ప్లీనరీ

## - యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి బైకని రవీందర్ యాదవ్

**వెల్గటూర్ ఫిబ్రవరి25 (నేషనలిస్ట్ వాయిస్)**



రాజ్యాధికారంతోనే యాదవ సామాజిక వర్గ మరియు బీసీ కులాల సమస్యలు పరిష్కారం అవుతాయని, రాజ్యాధికారం దిశగా యాదవులు, బీసీలంతా పయనించాలని యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి బైకని రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. రాజ్యాధికారంలో భాగస్వామ్యం లేకుండా సామాజిక న్యాయం సాధ్యం కాదని వెల్లడించారు. ఈనెల 28న హైదరాబాద్‌లోని తెలుగు విశ్వ విద్యాలయంలో జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ అధ్యక్షతన నిర్వహించనున్న దక్షిణ భారత యాదవ ప్లీనరీని యాదవులంతా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో సుమారు 18 శాతం జనాభా కలిగిన యాదవులకు జనాభా దామాషా ప్రకారం గా మంత్రి పదవి ఇవ్వాలని, చట్టసభల్లో యాదవులకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రత్యేక యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేసి, ఏడాదికి రూ.500 కోట్లు కేటాయించాలని, 50 సంవత్సరాలు దాటిన గొర్రెల కాపరులకు నెలకు రూ.5 వేల పింఛన్ అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాజకీయ చైతన్యం, విద్య , సామాజిక ఐక్యతతోనే ఆత్మగౌరవం నిలుస్తుందని, ఉద్యమాల ద్వారానే హక్కులు సాధ్యమవుతాయని, ఈ విషయాలపై యాదవులకు అవగాహన కల్పించేందుకే దక్షిణ భారత యాదవ ప్లీనరీ నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు.

# బయ్యారాన్ని నియోజకవర్గం చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన జేఏసి

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ ,ఫిబ్రవరి 25.**

బయ్యారం మండల కేంద్రాన్ని నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను మంగళవారం జేఏసి నాయకులు తన క్యాంపు కార్యాలయంలో కలిసివినతి పత్రాన్ని అందజేశారు.నియోజకవర్గాల విభజన జరిగితే బయ్యారం,గార్ల,గంగారం,కొత్తగూడ మండలాలను కలుపుతూ బయ్యారాన్ని గిరిజన నియోజకవర్గం గా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కు వినతి పత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో నియోజకవర్గ సాధన కమిటీ చైర్మన్ బానోతు చందర్ నాయక్, కన్వీనర్ వర్స ప్రకాష్ దొర,భూక్య రవి నాయక్,కొమిరె సాకి,బానోతు మోహన్,ఎండి.సుభాన్,తమ్మిశెట్టి రాందాస్,మేకపోతుల నాగేశ్వరరావు , పండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన సర్పంచ్ ప్రవీణ్ నాయక్

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ ,ఫిబ్రవరి 25.**

బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్. ఈ సందర్భంగా ఆసుపత్రి పరిసర ప్రాంతాలను పరిశీలించారు.డాక్టర్ ఉస్మాన్ సూచనల మేరకు ఆసుపత్రి పరిసరాప్రాంతాల్లో పారిశుద్ధ పనులు వెంటనే ప్రారంభించాలని గ్రామ కార్యదర్శి అలీ కీ సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బొమ్మ కంటి రాంబాబు,కాంగ్రెస్ నాయకులు ధారా రఘుపతి,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



## మార్చి 3న జరిగే రంగ్ హోలీ ఫెస్టివల్ నీ విజయవంతం చేయండి

**జమ్మికుంట : ఫిబ్రవరి 25, నేషనలిస్ట్ వాయిస్**

జమ్మికుంట పట్టణం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో బ్రదర్స్ టీమ్ ఆధ్వర్యంలో మెగా రంగ్ హోలీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ వేడుకలను రంగుల హరివిల్లుగా, సాంస్కృతిక ఉత్సాహంతో నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొనే వారికి బ్రదర్స్ టీమ్ తరఫున ఉచితంగా రంగులు, సంగీతం మరియు స్ప్రింక్లింగ్ వాటర్ సిస్టమ్ ఏర్పాటు చేయబడింది. విద్యార్థులు మరియు యువత ఉత్సాహంగా, సురక్షితంగా హోలీ పండుగను ఆనందించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ ( దిలీప్) పట్టణ సిఐ, రామకృష్ణ గౌడ్, మున్సిపల్ కమిషనర్ ఎండి, అయాజ్, హాజరై హోలీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యువత ఐక్యతతో, ఆనందంగా పండుగ జరుపుకోవాలని సూచించారు వేడుకల సందర్భంగా మద్యం, గుడ్లు, ధూమపానం వంటి ఇతరులకు హాని కలిగించే పదార్థాలు పూర్తిగా నిషేధించబడినట్లు నిర్వాహకులు స్పష్టం చేశారు. అందరూ నియమాలను పాటిస్తూ సంతోషంగా రంగుల పండుగను జరుపుకోవాలని కోరారు ఈ మెగా రంగ్ హోలీ ఉత్సవాన్ని బ్రదర్స్ టీం ఆర్గనైజర్స్ పాతకల ప్రవీణ్, సింగిరెడ్డి రంజిత్ రెడ్డి, గట్టు సాయిరామ్,సామల వెంకట్ రెడ్డి, కొత్త గణపతి రెడ్డి, పనికరి మహేష్ , మహేష్ ప్రణయ్, శివనాగరాజు, సందీప్, అఖిరానందన్ తదితరులు పాల్గొన్నారు..







## క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభచిన ఎంపీడీవో వెంకట ప్రసాద్

**వెల్గటూర్ ఫిబ్రవరి25 (నేషనలిస్ట్ వాయిస్)**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ ఉమ్మడి మండల టోర్నమెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొనుగోటి శ్రీనివాసరావు సహకారంతో, స్థానిక సర్పంచ్ బండమీది కవిత గోపి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ను మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి వెంకట ప్రసాద్ చేతుల మీదుగా ప్రారంభించారు.మొదటి రెండు బహుమతులు బండరి రాజేందర్ 5000,3000 అందజేస్తారు, 5000 వెలు విలువ చేసే షీల్డ్, మేమెంటోస్ మెరుగు నరేష్ గౌడ్ అందజేస్తారు. ఈ మొదటి మ్యాచ్ కొండాపురం మరియు గుల్లకోట మ్యాచులు ఆడాయి. దీనికి ఆర్గనైజర్ వడకపురం రాజు వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బి.రామస్వామి,గుమ్ముల సతీష్, గోపతి నరేష్,బారుపటి అజయ్,మెరుగు సంజయ్,వాడకపురం రాజు, తరల్ల నవీన్, పత్తిపాక సురేష్, సంతోష్,ప్రవీణ్,కాంటెం రాజు,కమలాకర్, మహేందర్, సురేష్,సిద్దు తదితరులు పాల్గొన్నారు



## అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం వెల్జాల్ సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ తిరుమల గ్రామ సర్పంచ్ వి రాములమ్మ

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 25 నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డి జిల్లా ఆమనగల్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ లోని వెల్జాల్ సెక్టార్ సూపర్వైజర్ తిరుమల ఆధ్వర్యంలో వెల్జాల్ (3) అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అక్షరభ్యాసం, అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సూపర్వైజర్ తిరుమల మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, ఐదు సంవత్సరాలు లోపు చిన్నారులు అంగన్వాడీ కేంద్రాలలో ఇచ్చే పౌష్టికాహారం, ఇతర కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. మరియు 3, నుండి 6 సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులకు ఆధార్ కార్డు తీయించుకోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో, సుప్రవైజర్ తిరుమల, గ్రామ సర్పంచ్ వి రాములమ్మ, ఉప సర్పంచ్ శివ విజయలక్ష్మి, వార్డు సభ్యులు ఎండి సుభాన్, నాయకులు వారణాసి వెంకటేష్ ఏఎన్ఎం సువర్ణ,అంగన్వాడీ టీచర్, నస్రీన్ బేగం, ఆయా లక్ష్మమ్మ, ఆశా వర్కర్ సరస్వతి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ, ఎస్టీలపై దాడులను సహించం

## - ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 25 నేషనలిస్ట్ వాయిస్**

ఎస్సీ, ఎస్టీలపై దాడులను సహించం , ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, బుధవారం కలెక్టరేట్లో నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర బాధితులను ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కమిషన్ సభ్యులు జిల్లా శంకర్ పరామర్శించారు.రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడుల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించినా సంబంధిత అధికారులపై తప్పనిసరిగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సీ, ఎస్టీలపై దాడులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ హెచ్చరించారు. నాగర్ కర్నూలు జిల్లా కలెక్టరేట్ లోని స్టేట్ చాంబర్లో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ ఇతర పోలీస్ అధికారులతో కలిసి ఘటనకు సంబంధించిన పూర్వాపరాలు, కేసు నమోదు ప్రక్రియ, బాధ్యులపై తీసుకుంటున్న చర్యలు, బాధితులకు అందిస్తున్న వైద్య సహాయం వంటి అంశాలపై అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. చిన్నారి తల్లిదండ్రులు గణేష్, మౌనిక కుటుంబ సభ్యులతో ఘటన పూర్వాపరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అన్ని విధాలుగా హామీ ఉంటామని, నిందితులకు కఠిన శిక్షలు అమలు జరిగే వరకు ఎస్సీ ఎస్టీ కమిషన్ బాధ్యతల పక్షాన నిలుస్తుందని, బాధితులకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని, అలాగే దర్యాప్తును వేగవంతం చేసి, బాధితులకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ ఒడ.. వాఎష్ట్రవసబశ్రీవస ఝుర్వం ఖఅస వాఎష్ట్రవసబశ్రీవస ఎతీఱఎవం (ౌతీవజవశ్‌ఱశీఅ శీట ుౌతీశీఎఱఅవం) ూష్, 1989 చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. బాధితులకు తక్షణ న్యాయం అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని సూచించారు. సమాజంలో సమానత్వం, భద్రత కల్పించడం ప్రభుత్వ ప్రాధాన్యత అని, ఎస్సీ, ఎస్టీల హక్కులను రక్షించడంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.కుమ్మెర ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ తో మాట్లాడి బాధ్యతలకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, కుమ్మెర కేసును త్వరగా పరిష్కరించేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి, బాధ్యతలకు సత్వర న్యాయం అందించే దిశగా ఎస్సీ ఎస్టీ కమిషన్ కృషి చేస్తుందని ఆయన తెలిపారు.కుమ్మెర బాధితులకు తక్షణ ఖర్చుల నిమిత్తం గణేష్, మౌనికలకు లక్ష రూపాయల చెక్కును అందజేశారు. అలాగే వచ్చే మూడు నెలల పాటు వారికి నిత్యవసర సరుకులు నిరంతరంగా అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశించారు. నిందితులపై హత్య కేసుతో పాటు ఎస్సీ ఎస్టీ కేసు బుక్






చేయాలని జిల్లా ఎస్పీకి సూచించారు. బాధ్యులు కుమ్మర గ్రామంలో వెళ్లడానికి ప్రాణహాని ఉంటుందని వారు భయంతో ఉన్నారని, నాగర్ కర్నూల్ లోని డబల్ బెడ్ రూమ్ ఏర్పాటు చేసి గణేష్ కు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. పోలీసులు పోలీస్ స్టేషన్‌కు ఏదైనా సమస్యపై వచ్చే ఎస్సీ, ఎస్టీ బాధితులకు పూర్తిస్థాయి రక్షణ కల్పిస్తూ, వారికి సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని, వారి ఫిర్యాదులను అత్యంత ప్రాధాన్యతతో స్వీకరించి, ఆలస్యం లేకుండా కేసులు నమోదు చేసి, చట్టపరమైన విధానాలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. అలాగే బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారికి భద్రతాభావం కల్పించడం పోలీసుల ముఖ్య బాధ్యత అని పేర్కొన్నారు.ఈ సమావేశంలో రెవిన్యూ, పోలీస్ శాఖల అధికారులు వివిధ సంఘాల కుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నుండి మంజూరైన ఇల్లు తిరిగి క్యాన్సల్ బాధితులకి న్యాయం చేయండి

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 25 నేషనలిస్ట్ వాయిస్**

లింగాల మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామంలోని బల్మూరు ముత్యాలు , ఈదన్న చెంచు కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగింది . ప్రభుత్వ అధికారులు వచ్చిన దానిని క్యాన్సల్ చేయడం జరిగింది .బల్మూరు ముత్యాలు చాలా బీదవాడు. అతనికి ప్రభుత్వ నుండి ఇల్లు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ముత్యాలు మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం వల్ల నాకు వచ్చిన ఇల్లు క్యాన్సల్ కావడం జరిగింది నాకు ఇల్లు లేనందున ఇల్లు ఇప్పించగలరని కోరుతున్నాను



## ప్రజల నీటి కష్టాలు తీర్చడానికి బోరు వెయ్యడం

### గ్రామ సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ బుడ్డయ్య

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 25 నేషనలిస్ట్ వాయిస్**

లింగాల మండల కేంద్రంలోని 13 వార్డులో గ్రామ సర్పంచ్ గ్రామ సర్పంచ్ శ్రీమతి పూజారి ఈశ్వరమ్మ బుడ్డయ్య ఆధ్వర్యంలో ప్రజల నీటి కష్టాలు తీర్చడానికి బోరు వెయ్యడం జరిగింది. ఇకనుంచి రాబోయే వేసవికాలం దృష్టిలో ఉంచుకొని బోరు వేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలోడిప్యూటీ సర్పంచ్ నాయకపు వీరస్వామి .వార్డు సభ్యులు ప్యారం శైలేశ్వరి . ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామ ప్రముఖులు ప్యారం శేఖర్,జట్పట్ పెంటయ్య, జట్పట్ నరసింహ, బునాద్రి నిరేష్ , బునాద్రి కార్తీక్, వెంకటేశ్వర్లు, బునాద్రి రాంపాండు, మసన శ్రీనివాసులు, మంగలి రాఘవులు వార్డు అభివృద్ధికి మరియు నీటి సమస్య పరిష్కారానికి కృషి చేసిన సర్పంచ్ కి, వార్డు మెంబర్ శైలేశ్వరి మరియు సహకరించిన కాంగ్రెస్ నాయకులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు.





## నూతనంగా ఎన్నికైన వనపర్తి పుర కౌన్సిలర్లకు ఘన సన్మానం

### అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ డా" సతీష్ యాదవ్

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

వనపర్తి పట్టణంలో పలు వార్డులు తిరుగుతూ అందుబాటులో ఉన్న అన్ని పార్టీల పుర కౌన్సిలర్లను పలకరించి... వారికి ఘన సన్మానం చేసిన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు,మరియు మిత్రులు. నాలుగవ వార్డ్ కౌన్సిలర్ గంధం శరవంద...... 15 వ వార్డు కౌన్సిలర్ సౌమ్య రఘు యాదవ్......, 22వ వార్డు కౌన్సిలర్ అరుణ శ్రీనివాసులు......, 18 వ వార్డు కౌన్సిలర్ మదన్,....... 23వ వార్డ్ కౌన్సిలర్ శ్రీకర్ గౌడ్........, 27 వార్డ్ కౌన్సిలర్ జంగిడి సరితా రవి...... లను కలిసి వారికి మున్సిపల్ చట్టాలపై అవగాహన చేసుకుని ప్రజలకు సేవ చేయాలని కోరుతూ, మున్సిపాలిటీలో జరుగుతున్న అవకతవకలను ఆపాలని, అధికార, విపక్షాలు కలిసి చర్చించుకుని ఎజెండాలు రూపకల్పన చేయాలని, ప్రజల మధ్య ఉంటూ వారి మన్ననలు పొందాలని వారితో సతీష్ యాదవ్ సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, శివకుమార్, చందు, నరసింహ, దివాకర్, అఖిల్ గౌడ్ రాములు, తదితరులు పాల్గొన్నారు.









## ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

### - గురుకుల కళాశాల ప్రిన్సిపల్ ఏ ఆర్ లక్ష్మి

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 25 నేషనలిస్ట్ వాయిస్**

పరీక్షలు బుధవారం మండల కేంద్రంలోని టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ గురుకుల కళాశాలలో ప్రశాంతంగా ప్రారంభమైనట్లు గురుకుల కళాశాల ప్రిన్సిపల్ ఏ ఆర్ లక్ష్మి తెలిపారు. ఈ పరీక్ష సెంటర్లో మొదటి సంవత్సరం మొత్తం 198 మంది విద్యార్థులకు గాను193 విద్యార్థులు హాజరయ్యారని 05 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు వారు తెలిపారు. ఇందులో161 జనరల్ విద్యార్థులు,37 మంది ఒకేషనల్ విద్యార్థులు ఉన్నారని వారు తెలిపారు జనరల్ విద్యార్థుల నుండి మొదటి రోజు పరీక్షకు05 మంది విద్యార్థులు గైరాజ అయినట్లు వారు తెలిపారు పరీక్ష జరిగే ప్రదేశంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై బి నరేష్, పోలీసు అధికారులు సహకారం అందిస్తున్నట్లు వారు తెలిపారు.

# లక్ష్యానికి చేరువలో రుణాల పంపిణీ

- ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ 2025 నుండి డిసెంబర్ 2025

వరకు రూ.11358.47 కోట్ల రుణాలు మంజూరు - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**

జిల్లాకేంద్రంలోని ఖణజజదీ సమావేశం మందిరంలో బ్యాంకర్లు , జిల్లా అధికారులతో రైతులకు రుణాల పంపిణీ, స్వయం సహాయక సంఘాల రుణాలు, రికవరీ, పీఎం జి.పి.వై. రుణాలు, ఎస్సీ, బిసి, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల పథకాలకు సంబంధించి రుణ లక్ష్య పురోగతి పై డి.సి.సి, డి.ఎల్.ఆర్.సి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుండి డిసెంబర్ వరకు 84.55% రుణాలను పంపిణీ చేసినందుకు బ్యాంకర్లందరినీ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అభినందించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో వివిధ ఆర్థిక మద్దతు పథకాల లక్ష్యసాధనకు రుణాలు అందించడంలో బ్యాంకర్లు పూర్తిస్థాయిలో సహకరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బ్యాంకర్లను కోరారు. వివిధ ఆర్థిక మద్దతు పథకాలకు సంబంధించి వంద శాతం లక్ష్యసాధనకు బ్యాంకర్లు, ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. రైతులు తమ రుణాలను రెన్యూవల్ చేసుకునే అంశం పై వారికి అవగాహన కల్పించాలని, జిల్లాలో వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ బ్యాంకర్లు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని తెలిపారు.2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 2025 నుండి డిసెంబర్ 2025 నెల వరకు రూ. 11358.47 కోట్ల రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా వ్యవసాయం మరియు వ్యవసాయ అనుబంధ రంగాలకు గాను రూ. 4665.81 కోట్లు, ఎంఎస్ఎంఈ రంగంలో రూ. 2329.25 కోట్లు, విద్యా రుణాలకు రూ. 14.52 కోట్లు, హౌసింగ్ లోన్స్ రూ. 161.52 కోట్లు, SHG group loans రూ.918.38 కోట్లు మరియు ఇతర రంగాలకు సంబంధించి రూ.3268.99 కోట్లు రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు. అర్హులైన రైతులు అందరికీ రుణాలు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న రుణాల ప్రతిపాదనలు సైతం బ్యాంకర్లు త్వరగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వివిధ పథకాలలో రుణాలు మంజూరి అయిన లబ్ధిదారులు, స్వయం సహాయక సంఘాలు తిరిగి సకాలంలో బ్యాంకులకు చెల్లించేలా ఆయా శాఖల అధికారులు జిల్లాలో రుణాల రికవరీ పై శ్రద్ధ వహించాలని ఆదేశించారు. యువతకు ఉపాధి అందించే విషయంలో అధికారులు చొరవ చూపాలని బ్యాంకర్లకు సూచించారు. జిల్లాలో ప్రధానమంత్రి స్వానిది కింద మొదటి, రెండవ, మూడవసారి రుణం దరఖాస్తు చేసుకున్న వారి పెండింగ్ దరఖాస్తులను మరియు PMEGP, PM Viswakarama Yojana scheme అప్లికేషన్ లను సత్వరం పరిష్కరించాలని బ్యాంకర్లకి సూచించారు. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశానుసారంగా ఫైనాన్షియల్ ఇంక్లూషన్ లో భాగంగా 09.02. 2026 నుండి 13.02.2026 వరకు "ఖ్జ - సురక్షిత బ్యాంకింగ్ కు మీ తొలి అడుగు" నినాదముతో కరీంనగర్ జిల్లాలో సభలను నిర్వహించి బ్యాంకులు అవగాహన సదస్సులు నిర్వహించారని తెలియజేశారు. వినియోగదారులు తమ ఖాతాలను తాజా పత్రాలతో నవీకరించాలి అని తెలియచేసారు.కలెక్టర్ మాట్లాడుతూ క్లైమ్ చేయని ఆర్థిక ఆస్తులకు హక్కుదారులు అవసరమైన పత్రాలతో తమ బ్యాంకులను మరియు ఇతర సంస్థలను సంప్రదించి నిధులను తిరిగి పొందాలని విజ్ఞప్తి చేశారు.ప్రజలు తమ యొక్క అన్ క్లైమేడ్ డిపాజిట్ వివరాలను తెలుసుకోవటానికి గూగుల్లో ఖణ+ూవీ పోర్టల్ లో





మీ పేరు రిజిస్టర్ చేసుకొని మీ వివరాలతో మీయొక్క ఎకౌంటు ఉన్నదో లేదో కూడా చూసుకోవచ్చు అని తెలియచేసారు. కాబట్టి ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించుకొని పాత ఖాతాలో మరిచిపోయిన అమౌంట్లను తిరిగి తీసుకోవచ్చని సూచించారు. జీరో బ్యాలెన్స్ ఖాతాలు, ఇతర పొదుపు బ్యాంకు ఖాతాలు కలిగిన వారు వారి ఖాతాలని ఆధార్ కార్డ్, పాన్ కార్డ్ వివరాలు బ్యాంకు వాళ్ళకు యిచ్చి రి కే వై సి చేసుకోవాలని సూచించారు.ఎస్ హెచ్ జి గ్రూపు సభ్యులందరూ తాము బ్యాంకర్ల నుండి తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకొని వ్యాపార అభివృద్ధికై ఉపయోగించాలని మరియు రుణాలను సకాలంలో తిరిగి చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఎల్డిఎం ఆంజనేయులు, ఆర్బిఐ LDO Yaswanth , ddm S. Jaye prakash from నాబార్డ్ , ఎస్బిఐ agm venkatesh, jáTT_× AGM, {¡J; Rm బాల నాగు, కెడీసీసీబీ CEO Satyanarayana , అన్ని బ్యాంకుల కంట్రోలర్స్, coordinators కరీంనగర్ లోకల్ బ్రాంచ్ మేనేజర్స్, డిఎఓ , జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎమ్ , డిడబ్ల్యూఓ సరస్వతి, అడిషనల్ డిఆర్డిఏ సునీత, DRDO, PD MEPMA, తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ దిలీప్ వార్డు సందర్శించిన

**జమ్మికుంట: ఫిబ్రవరి 25 నేషనలిస్ట్ వాయిస్**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి పలు వార్డులను సందర్శించిన నూతన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) , వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ వార్డులలో పలువురు వర్షాల సమయంలో డ్రైనేజ్ సమస్య మరియు రానున్న ఎండాకాలం నీటి వరదల గురించి వివరించగా సానుకూలంగా స్పందించిన చైర్మన్ మాట్లాడుతూ కొత్త రోడ్డు మరియు డ్రైనేజీ గురించి కాలువల కోసం కృషి చేస్తామని మరియు నీటి సమస్య తలెత్తకుండా చూస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గౌరవ కౌన్సిలర్లు కొలకని రాజు, అజయ్,పరశురామ్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు....





## ఘనంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సుల్తానాబాద్ ఫిబ్రవరి-25 నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలో పెద్దపల్లి అభివృద్ధి ప్రదాత మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలను అభిమానులు పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా ప్రత్యేక గుర్తింపు పొందారన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గుణపతి,మండల పార్టీ సీనియర్ నాయకులు మొరపల్లి మోహన్ రెడ్డి, తాళ్ళపల్లి మనోజ్ గౌడ్, మండల పార్టీ కన్వీనర్లు బోయినీ రాజమల్లయ్య, గుడిపాటి శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ మొలుగూరి అంజయ్య గౌడ్, ఫకీర్ యాదవ్, సుద్దాల సర్పంచ్ ఒజ్జ సంపత్ , పదకొండవ వార్డు కౌన్సిలర్ కల్వల ఓదెలు, మాజీ సర్పంచ్ శ్రావణ్,ఆకుల రాజయ్య, సాజిద్,కనకం శంకర్, పొన్నం ఎల్లయ్య, కౌన్సిలర్ అభ్యర్థులు చొప్పరి అరుణ్ కుమార్, గాజుల అరుణ్, మల్లికార్జున్, బుర్ర రమేష్, చొప్పరి సాయికుమార్ వంశీ,బిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కౌన్సిలర్ లకు ఘన సన్మానం

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 25 నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని ఆరు ఏడు తొమ్మిద వ వార్డు కౌన్సిలర్లు బాకం సాయి కిరణ్, ఉట్ల వరప్రదీప్, తొర్రికొండ ప్రభాకర్ లను బస్తి దావఖాన డాక్టర్ సింధుజ, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు సమత, అంగన్వాడి టీచర్ అరుణ ల ఆధ్వర్యంలో యాదవ నగర్ లో బుధవారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా వార్డు పరిధిలలో ఉన్న సమస్యలను వార్డు కౌన్సిలర్ల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్లు మాట్లాడుతూ దశలవారీగా సమస్యలను పరిష్కరించి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలో కార్యక్రమంలో ఏఎన్ఎం సరస్వతి ,ఆశలు రమ, స్వప్న తోపాటు యాదవ నగర్ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..



## జిల్లా ఎస్పీని కలిసిన వనపర్తి నూతన మున్సిపల్ చైర్మన్

- వనపర్తి నూతన మున్సిపల్ చైర్మన్‌కు అభినందనలు తెలిపిన ఎస్పీ!!

- ప్రజల కోసం కలిసికట్టుగా పనిచేయాలి ఎస్పీ సూచన!!

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

బుధవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన శ్రీమతి ఎస్ ఎల్ ఎన్, మాదవి రమేష్ జిల్లా ఎస్పీ శ్రీమతి లిసునిత రెడ్డి, ఐపీఎస్., ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.ఎస్పీ నూతనంగా ఎన్నికైన చైర్మన్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పరిపాలన, పట్టణ అభివృద్ధి, ప్రజా భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, మహిళల రక్షణ, ప్రజలకు మెరుగైన సేవలందించి ప్రజా సమస్యల పరిష్కారం సమాజంలో విశ్వాసం, శాంతి, ప్రజల జీవన ప్రమాణాలు, భద్రత, క్రమశిక్షణ, చట్టపరమైన అవగాహన అన్నీ కలిసివచ్చినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది. ప్రజల అవసరాలు, భద్రత, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని పరిపాలన సాగించాలని ఎస్పీ అన్నారు.





## అభివృద్ధి ప్రదాత మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సుల్తానాబాద్ ఫిబ్రవరి-25 నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలోని పెద్దపల్లి అభివృద్ధి ప్రదాత మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి జన్మదినం సందర్భంగా,సుల్తానాబాద్ మానసిక పునరావాస వికలాంగుల కేంద్రంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అలాగే ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు బాలింతలకు ఫ్రూట్స్ బ్రెడ్స్, పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆరేపల్లి రాకేష్ మాట్లాడుతూ, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తి అని, ప్రజలపై ప్రేమ అభిమానాలు పొందారని, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తి దాసరి మనోహర్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మహమ్మద్ రఫీక్, చొప్పరి అరుణ్ కుమార్,ఆరేపల్లి రితేష్, ఆరెపల్లి ప్రశాంత్, చిటికెల పరమేష్, శంకర్, చొప్పరి సాయికుమార్, చొప్పరి వంశీ, కన్నవేణి సతీష్, కనకం శంకర్, బిఆర్ఎస్ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు..







## రోడ్డు భద్రతపై అవగాహన

**నేషనలిస్ట్ వాయిస్ /చిన్నశంకరంపేట ఫిబ్రవరి 25**

చిన్న శంకరంపేట మండలంలోని చందంపేట గ్రామంలోని ఎం ఎస్ ఎన్ కంపెనీ లో రోడ్డు భద్రతపై కార్మికులకు స్థానిక ఎస్సై నారాయణ గౌడ్ ,బుధవారం అవగాహన కల్పించారు. వాహనాలు నడిచేటప్పుడు హెల్మెంట్ ధరించి, వాహనాలకు సంబంధించిన పత్రాలు ఉండాలని తెలిపారు. వాహనాలు అతివేగంగా నడపడాలని, తన వెనుక కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారని తెలుసుకొని వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు నియమ నిబంధనల ప్రకారమే నడపాలని సూచించారు.




## కుమ్మెర కుల ఉన్మాదుల దిష్టిబొమ్మకు ఉరివేసి వినూత్న నిరసన!!

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

నాగర్ కర్నూల్ జిల్లా .. మండలం.. కుమ్మెర సంఘటనపై సిపిఐ ఆధ్వర్యంలో వనపర్తి అంబేద్కర్ చౌక్ లో అగ్ర కుల ఉన్మాద నిందితుల దిష్టిబొమ్మను సిపిఐ జెండాకు ఉరితీసి వినూత్న నిరసన తెలిపారు. బుధవారం దిష్టిబొమ్మను సిపిఐపార్టీ ఆఫీస్ నుంచి తెచ్చి అంబేద్కర్ చౌక్ లో ఉరి తీసి, నిందితులకు ఉరిశిక్ష వేయాలని,నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్ తదితరులు మాట్లాడారు. కుమ్మెరలో మల్లన్న జాతరకు వెళ్లిన రజక కులానికి చెందిన మహిళలు దైవదర్శనం చేసుకోకుండా అడ్డుపడి, బూతులు తిట్టి, గణేష్ అనే వ్యక్తిని కొట్టారన్నారు. రెండు నెలల పసిపాపను కనికరం లేకుండా కాలితో తన్ని మృతికి కారణం అయ్యారన్నారు. సంఘటన ఫిబ్రవరి 18న జరిగిందని ఇప్పటికి వారం రోజులు అయినప్పటికీ 8 మంది నిందితుల్లో కేవలం ముగ్గురిని మాత్రమే అరెస్టు చేసి తక్కిన ఐదుగురు పరారీలో ఉన్నారని పోలీసులు చెబుతున్నారు అన్నారు. పోలీసులు తలుచుకుంటే 24 గంటల్లో అరెస్టు చేయవచ్చని జాప్యం జరుగుతుంటే పోలీసులు నిందితుల కొమ్ముకాస్తున్నారని అనుమానం కలుగుతుందన్నారు. నిందితులు అధికార పార్టీ వారుకావటమే కారణమన్నారు. శంషాబాద్ లో దిశహత్యాచార కేసులో వేగంగా స్పందించిన పోలీసులు, కుమ్మెర లో పసిపాప మృతి కేసులో నిందితులను అరెస్టు చేయడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. దిశా అగ్రకులానికి చెందినవారు కాగా పసిపాప పేద రజక కులానికి చెందిన వారికి కావటమే కారణమని ఆరోపించారు. వెంటనే నిందితులను అరెస్టు చేయాలని, వారిని కఠినంగా శిక్షించాలని, కుమ్మెర బాధిత కుటుంబానికి నష్టపరిహారం ఇవ్వాలని అన్ని రకాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మాజీ సర్పంచ్ కళావతమ్మ, పట్టణ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పృధ్వీనాదం, రమణ, వంశీ, శేఖర్ ఎన్ ఏ ఫైవ్ డబ్ల్యూ పట్టణ కన్వీనర్ జయమ్మ,భువన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్న కురుమన్న, సిపిఐ మాజీ పట్టణ సహకార దర్శి ఎర్రకురుమన్న, రాంబాబు, వెంకటమ్మ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

**ప్రతీ పరీక్ష కేంద్రం వద్ద 'స్టాటిక్ ఫోర్స్'తో పటిష్ట భద్రత**

**అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు**

**విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసేలా వాతావరణం**

**కరీంనగర్, నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 25:**

రాష్ట్రవ్యాప్తంగా నేటి నుండి ప్రారంభమైన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నేపథ్యంలో, కరీంనగర్ నగరంలోని పలు పరీక్షా కేంద్రాలను పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. పరీక్షా కేంద్రాల వద్ద జరుగుతున్న భద్రతా ఏర్పాట్లను, సీసీ కెమెరాల నిఘాను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, పరీక్షలు పారదర్శకంగా, ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రతీ పరీక్షా కేంద్రం వద్ద ఒక నిరంతర నిఘా ఉంచేందుకు 'స్టాటిక్ ఫోర్స్'ను (Static Force) కేటాయించామని, పరీక్ష ముగిసే వరకు సిబ్బంది విధుల్లో ఉంటారని తెలిపారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని, వారికి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించడంలో పోలీసు శాఖ సహకరిస్తుందని భరోసా ఇచ్చారు.పరీక్షా విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఇతర పోలీసు అధికారులు మరియు విద్యాశాఖ ప్రతినిధులు పాల్గొన్నారు.



# మావోయిస్టుల అంతం అసాధ్యం

## వారి నిర్మూలనపై కేంద్రానివి పగటి కలలు

**రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి భరోసా ఇవ్వాలి.**

**సంక్షేమ పథకాల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెట్టాలి.**

**కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మత్తులు చేపట్టాలి.**

**సిపిఐ జాతీయ నాయకుడు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి.**

**కరీంనగర్ బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**

దేశంలో మావోయిస్టుల ఏరివేత అసాధ్యమని, అసమానతలు,ఆకలి కేకలు ఉన్నన్ని రోజులు ఉద్యమాలు నడుస్తూనే ఉంటాయని,మావోయిస్టులను అంతం చేయడం సాధ్యమని, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో పరిపాలన కొనసాగిస్తుందని సిపిఐ జాతీయ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. బుధవారం నగరంలోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మావోయిస్టుల ఏరివేత పై డెడ్ లైన్ పెట్టి, పోలీసులను ఉసిగొల్పటం అప్రజాస్వామికమని అన్నారు. రాజ్యాంగబద్ధ పాలన వీడి, నియంతృత్వ పాలనతో దేశంలో అలజడి రేపెందుకు బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. వేలాది మంది పోలీసుల బూట్ల చప్పుళ్ళతో,తుపాకీ తూటాలతో సామాన్య అమాయకులు సమిదలవుతున్న నేపథ్యంలో మావోయిస్టులు తీసుకుంటున్న నిర్ణయం తాత్కాలిక విరామమే కానీ,ఉద్యమం అంతం కాదని తేల్చి చెప్పారు. కరీంనగర్ పార్లమెంటు నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మావోయిస్టుల పట్ల చేస్తున్న అనుచిత వ్యాఖ్యలు సమర్థనీయం కాదని అవి ఆయన అవివేకానికి నిదర్శనమని అన్నారు. మావోయిస్టుల ఏరివేత బిజెపి పార్టీకి గగనకుసుమంగా మారుతుందని స్పష్టం చేశారు. రజాకార్లతో పోరాడి కమ్యూనిస్టులు చేసిన రక్త తర్పణం, సాయుధ పోరాటం, త్యాగాల చరిత్ర కలిగిన తెలంగాణలో రాజకీయ పట్టు సాధిస్తామని అనుకోవటం కలగా మారుతుందన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో బిజెపి పాలన సాగించేందుకు ఎంతకైనా వెనుకాడేది లేదనే రీతిలో వ్యవహరించటం సిగ్గుచేటని విమర్శించారు. ఉచితాలపై ఓవైపు సుప్రీం కోర్టు చివాట్లు పెడుతున్నా , పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో పాగా వేసేందుకు ఇప్పటినుంచి కుట్రలు కుతంత్రాలకు తెరలేపుతున్నదని, ఉచిత పథకాల పేర అక్కడి ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రస్తుత పోటీ యుగంలో మానవ రహితంగా రాకెట్లు అంతరిక్షంలోకి దూసుకుపోతుంటే, తెలంగాణలో ఇంకా కుల రక్కసి రాజ్యమేలుతుండడం శోచనీయమని అన్నారు. సామాజిక అసమానతలు సృష్టిస్తూ రాజకీయ పబ్బం గడుపుకునేందుకు కొన్ని వర్గాలు పావులు కదుపుతున్నాయని, ఇందుకు నిదర్శనమే నాగర్ కర్నూలు జిల్లాలోని కుమ్మెర గ్రామంలో ఇటీవల జరిగిన ఉదంతమని అన్నారు. అగ్రవర్ణ అహంభావానికి రెండు నెలల చిన్నారి బలి కావడం దురదృష్టకరమన్నారు. ఘటనకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే




వారిపై చర్యలు తీసుకోవాలని,ఎఫ్ఐఆర్ కాపీని విడుదల చేయాలన్నారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని,రైతులకు భరోసా కల్పించాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని, గత ప్రభుత్వం ప్రారంభించిన పెట్టుబడి సాయం రైతుబంధు పథకాన్ని, రైతు భరోసాగా మార్చి సాయం మరింత పెంచినా విడుదల చేయకపోవడం వల్ల రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని,. పొలాలు దున్ని నాట్లు వేసి కలుపు తీసిన, పంట కోతకు వచ్చినా ఇప్పటివరకు యాసంగి రైతు భరోసా మొత్తం రైతుల ఖాతాలో జమకాక పోవడం దారుణమని,రైతు బిడ్డనని చెప్పుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటిన మేనిఫెస్టోలో పొందుపరిచిన సంక్షేమ పథకాలు ఇప్పటికీ సక్రమంగా అమలు చేయకపోవడం సముచితం కాదన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ యంత్రాంగాన్ని పటిష్టం చేసి భూభారతి పథకాన్ని వెంటనే అమలు చేయాలని అన్నారు. సాదా బైనమాలతో కబ్జాలో ఉన్న వారికి పట్టాలు అందించాలని కోరారు. తెలంగాణ వరప్రదాయిని అంటూ చెప్పుకునే కాళేశ్వరం ప్రాజెక్టు కూలేశ్వరంగా మారడంతో, ఉత్తర తెలంగాణ నుంచి దక్షిణ తెలంగాణ వరకు తిరిగి పూర్వస్థితికి చేరే అవకాశాలు కనిపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాళేశ్వరం తో పాటు దేవాదుల , మల్లన్న సాగర్ ప్రాజెక్టులకు మరమ్మత్తులు చేసి నీటిని పంపింగ్ చేయాలని సూచించారు. విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, జిల్లా కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి సురేందర్ రెడ్డి,కొయ్యడ సృజన్ కుమార్,బోయిని అశోక్,టేకుమల్ల సమ్మయ్య, నాగెల్లి లక్ష్మారెడ్డి,బోయిని తిరుపతి,న్యాలపట్ల రాజు, ఏ ఐ ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి,సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు,కటికరెడ్డి బుచ్చన్న యాదవ్,బీర్ల పద్మ,నాయకులు గామినేని సత్యం,కూన రవి, శాంత కుమార్ తదితరులు పాల్గొన్నారు

# బీసీ బిడ్డల రక్తంపై కాంగ్రెస్ పాలన చేస్తుంది

**పసి పాప మృతికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి**

**మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్ హెచ్చరిక**

**నెక్కొండ 25 ఫిబ్రవరి నేషనలిస్ట్ వాయిస్**



బీసీ బిడ్డల రక్తంపై కాంగ్రెస్ పాలన చేస్తుందని, కుమ్మెర జాతరలో పసిపాప మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని నెక్కొండ మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్ తన ఇంటి వద్ద ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ నాయకుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్‌గా ఉండటం, బీసీ మంత్రులు ప్రభుత్వంలో ఉన్నా బీసీ బిడ్డలకు న్యాయం జరగకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బీసీలపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలకు అధికార పార్టీ మౌన సమ్మతి ఇస్తోందని మండిపడ్డారు. నాగర్ కర్నూల్ మండలం చాకలి ఐలమ్మ గారి సెంటర్ పరిధిలోని కుమ్మెర గ్రామంలో కుమ్మరి మల్లికార్జున స్వామి జాతర సందర్భంగా చోటుచేసుకున్న ఈ ఘటన కుల అహంకారానికి పరాకాష్ట అని అన్నారు. దైవ దర్శనానికి వెళ్లిన చంద్రకళ కుటుంబాన్ని తక్కువ కులం వారు అంటూ గుడిలోకి రానివ్వకుండా అడ్డుకోవడం, నోటికొచ్చినట్లు దుర్భాషలాడటం దొరల పాలన కొనసాగుతుందనే దానికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రకళ జగ్గయ్య దంపతులపై కుల ఉన్మాదంతో దాడి చేసి, వెంట్రుకలు పట్టుకుని ఈడ్చి, జాతరకు వచ్చిన జనాలపైకి విసిరి కొట్టడం అత్యంత అమానుషమని తెలిపారు. విషయం ఏమిటని అడిగిన వారి చిన్న కుమారుడు గణేష్‌పై కూడా అధికార పార్టీ నాయకులు, గ్రామ సర్పంచ్ సహా నలుగురు కలిసి పాశవికంగా దాడి చేశారని ఆరోపించారు. పసిపాపను చూసైనా వదిలేయాలని తల్లిదండ్రులు కాళ్ల మీద పడి వేడుకున్నా, కనికరం లేకుండా రెండు నెలల చిన్నారిని కాలితో తన్ని చంపడం కుల రాక్షసత్వానికి పరాకాష్ట అని మండిపడ్డారు. ఈ పసిపాప మృతికి రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా బాధ్యత వహించాలని, ఇది ప్రభుత్వ హత్యతో సమానమని గటిక అజయ్ కుమార్ వ్యాఖ్యలు చేశారు.నిందితులను గుర్తించినప్పటికీ ఇప్పటికీ అరెస్టులు జరగకపోవడం వెనుక రాజకీయ అండదండలు స్పష్టంగా కనిపిస్తున్నాయని అన్నారు. దోషులను కాపాడే ప్రయత్నం కొనసాగితే బీసీ, బహుజన సమాజం మౌనంగా ఉండదని హెచ్చరించారు. ఎంతటి వారైనా సరే దోషులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకొని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బహుజనులపై దాడులు, దౌర్జన్యాలు కొనసాగితే కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

# మధురిమలు' రూపకర్త ఈర్ల సమ్మయ్యకు ఘన సన్మానం

**అధికారుల చేతుల మీదుగా సేవా పురస్కారం అందజేత**

**మధురిమల రూపకర్త ఈర్ల సమ్మయ్యకు దక్కిన అరుదైన గౌరవం**

**అభినందించిన ఎంపీడీవో, తహసిల్దార్, ఎంఈఓ**

**పెద్దపల్లి జిల్లా ఫిబ్రవరి 25నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి**

పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య 2026 సంవత్సరానికి గాను ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సేవా పురస్కారానికి ఎంపికైన విషయం తెలిసిందే. ఈ నెల 22న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడప జిల్లాలో అవార్డు ప్రదానోత్సవం నిర్వహించగా, దూర ప్రయాణం సాధ్యంకాకపోవడంతో నిర్వాహకులు కొరియర్ ద్వారా పురస్కార పత్రం, జ్ఞాపిక, శాలువాను పంపించారు. నిర్వాహకుల సూచన మేరకు బుధవారం కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఎంపీడీవో కలికోట రామ్మోహన్, తహసిల్దార్ జగదీశ్వర్ రావు, ఎంఈఓ సిరిమల్ల మహేష్ చేతుల మీదుగా ఈర్ల సమ్మయ్య ఘన సన్మానం పొందారు. అధికారులు సేవా పురస్కారాన్ని అందజేసి ఆయనకు అభినందనలు తెలిపారు. విద్యా, సాహిత్య, సామాజిక రంగాల్లో ఈర్ల సమ్మయ్య చేస్తున్న విశేష సేవలను వారు కొనియాడారు. భవిష్యత్తులో మరెన్నో పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. అంకితభావంతో పనిచేస్తూ పాఠశాలలను అభివృద్ధి పరచడంలో ఆయన చూపుతున్న కృషి ప్రశంసనీయమని తెలిపారు. తాను పనిచేస్తున్న గ్రామాల్లో డ్రాపౌట్లు లేకుండా చేయడమే కాకుండా, మధ్యలో బడి మానివేసిన విద్యార్థులను తిరిగి చదువులోకి తీసుకురావడంలో కృషి చేస్తున్నారని చెప్పారు. 'మధురిమలు' అనే నూతన తెలుగు లఘు కవితా ప్రక్రియను ప్రారంభించి ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని రచయితలు, కవులతో రచనలు చేయిస్తూ సామాజిక చైతన్యానికి తోడ్పడుతున్నారు.మేఘనా సాహితీ కళావేదిక ఆధ్వర్యంలో ఆన్లైన్‌లో మధుర కవి భూషణ,



మధుర కవి విభూషణ, సహస్ర మధురకవిభూషణ, సహస్ర మధుర పురస్కారాలను అందజేస్తూ కవులను ప్రోత్సహిస్తున్నారు. అదేవిధంగా నిరుపేదలు, నిరాశ్రయులు, ఆపదలో ఉన్నవారికి సహాయం చేస్తూ పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ, ఉన్నతాధికారుల చేతుల మీదుగా సేవా పురస్కారం అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈర్ల సమ్మయ్యకు సేవా పురస్కారం లభించడం పట్ల ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు హెల్మెట్ల పంపిణీ

**మాడుగులపల్లి, ఫిబ్రవరి 25 నేషనలిస్ట్ వాయిస్**

వార్తా సేకరణలో నిరంతరం ప్రయాణించే జర్నలిస్టులు తమ ప్రాణ రక్షణ కోసం తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ సూచించారు. బుధవారం మాడుగులపల్లి మండల కేంద్రంలో ఎస్సై కృష్ణయ్య చొరవతో, సర్పంచులు అరూరి నరేష్, అండం రేణుక యాదయ్యల ఆర్థిక సహకారంతో వర్కింగ్ జర్నలిస్టులకు హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జర్నలిస్టుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించిన పోలీస్ శాఖను, సహకరించిన సర్పంచులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు, పాత్రికేయులు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన స్థానిక సర్పంచ్

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 25**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూర్(యం)గ్రామం ఇందిరానగర్ కాలనీకి చెందిన గట్టు బిక్షపతి గత పది రోజుల క్రితం గుండెపోటుతో మరణించారు.బుధవారం ఆయన దశదినకర్మ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్,మాజీ సర్పంచ్ బీసు చందర్ గౌడ్,మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి,కోరే బిక్షపతి,అజీముద్దీన్,జయశ్రీ అబ్బ సాయిలు,నాతి రాజు, వార్డు సభ్యులు గట్టు విశాల్ బూడిద వెంకన్న,స్వామి, బిజెపి జిల్లా నాయకులు బొబ్బలి ఇంద్రారెడ్డి,బిజెపి మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్,బండారి సత్యనారాయణ,గట్టు శంకర్,కదిరి దశరథ గట్టు ఇస్తారి,జ్ఞానేశ్వర్,విజయ్, చంద్రయ్య పరుశరాములు, రాజు,రాజేష్,నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# హెల్మెట్ ఒక వస్తువు కాదు ప్రాణాన్ని కాపాడే రక్షణ ఆయుధం - డిసిపి రామ్ రెడ్డి

**సుల్తానాబాద్ ఫిబ్రవరి-25 నేషనలిస్ట్ వాయిస్**

అరైవ్ అలైవ్ రెండో విడత కార్యక్రమంలో భాగంగా సుల్తానాబాద్ పట్టణంలో హెల్మెట్, సీట్ బెల్ట్ ఉపయోగాల గురించి అవగాహన కల్పించారు.అనంతరం హెల్మెట్ , సీట్ బెల్ట్ ధరించిన వాహనదారులకు పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, ఏసీపీ జి. కృష్ణ తో కలిసి గులాబీ పువ్వులు అందించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ ప్రతి మోటార్ సైకిల్ వాహనదారుడు హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ ధరించని వారిపై తరచుగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, కేసులు నమోదు చేస్తామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధరించకుండా చాలామంది మోటార్ సైకిల్ వాహనదారులు తరచుగా మరణించడం జరుగుతుందన్నారు.ప్రతి ఒక్కరూ వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్ వెంబడి ఉంచుకోవాలని, త్రిబుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు.మోటార్ సైకిల్ వాహన చోదకులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని హెల్మెట్ బరువుగా కాకుండా బాధ్యతగా భావించాలని, హెల్మెట్ మా శాసనం కాదు మీ సంక్షేమం, హెల్మెట్ ఒక వస్తువు కాదు ప్రాణాన్ని కాపాడే ఆయుధం. రోడ్ చిన్నదైనా పెద్దదైన, పడితే ప్రమాదమే ఆదమరిస్తే విషాదమైన ఎక్కడైనా ఎప్పుడైనా చిన్నవారైన పెద్దవారైనా ప్రమాదం పొంచి ఉన్నదని ఎవరికెరుక అందుకే ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు ప్రజలందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, ఎస్ ఐ చంద్ర కుమార్, లతో కానిస్టేబుల్ మునీందర్, సిబ్బంది పాల్గొన్నారు..



# మహాలక్ష్మి పథకంలో మహిళలకు 2,500 రూపాయలు ఇవ్వాలి

**మహిళలకు ఇస్తామని చెప్పిన తులం బంగారంతో కలిపి కళ్యాణ లక్ష్మీ ఇవ్వాలి ఇవ్వాలి.**

**మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడి చేస్తాం**

**గుంజపడుగు హరిప్రసాద్ జిల్లా అధ్యక్షుడుతెలంగాణ జాగృతి కరీంనగర్.**

కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీలు నాలుగు వందల ఇరవై హామీలు ఇవ్వడంతో తెలంగాణ ప్రజలు నమ్మి ఓట్లు వేస్తే ముఖ్యమంత్రి మాత్రం మహిళల ఇచ్చిన హామీలు మాత్రం అమలు చేయడం లేదు. అందుకేస కరీంనగర్ లో తెలంగాణ జాగృతి ఆద్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు దర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రిగా మీరు పదవీ బాధ్యతలు స్వీకరించిన వంద రోజులలో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పటి వరకు మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చెయ్యడంలో పూర్తిగా వైఫల్యం చెందారు అందుకే ఈరోజు మహిళలు ఈ ముఖ్యమంత్రి మీద దర్నాలు చేసి వారికి ఇచ్చిన హామీలు గుర్తు చేస్తున్నారు. కానీసం ఈ బడ్జెట్ లోనైన మనకు సంబంధించిన హామీల అమలు కోసం ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుదో అని మహిళల ఎంతో ఆశాగ ఎదురు చూస్తున్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాకముందు డిల్లీ నాయకులను తీసుకువచ్చి మహిళలకు మహాలక్ష్మి పథకం కింద 2,500 రూపాయల నెలవారీ ఆర్థిక సహాయం ఇస్తాం, కళ్యాణలక్ష్మి క్రింద తూలం బాంగరం, చదువుకునే అమ్మాయకు స్కూటిలు ఇస్తాం అదేవిధంగా నాలుగు వెయ్యిల పించను మంజూరు చేస్తాం మహిళల రక్షణ కోసం ప్రత్యేకమైన చట్టాలను తీసుకువస్తాం అని ఇలా అనేకమైన అమలుకానీ హామీలు ఇచ్చి అధికారంలోకి రావడం జరిగింది ముఖ్యమంత్రి పదవి చెప్పట్టిన రేవంత్ రెడ్డి ఇరవై ఆరు నెలలు అయినప్పటికీ మహిళలకు ఇచ్చిన హామీల ఊసేలేదు అందుకే ఈరోజు కరీంనగర్ తెలంగాణ జాగృతి ఆద్వర్యంలో మహిళల ఇచ్చిన ఎన్నికల హామీలు అమలు చెయ్యాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేసి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని వారు అన్నారు ప్రభుత్వం అతిత్వరగా ఇచ్చిన హామిలను నెరవేర్చకపోతే ముఖ్యమంత్రి ఇల్లు ముట్టడి చేస్తాం అమి జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు అంకం శివరాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాకల తిరుపతి, అదివాసి విభాగం జిల్లా అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్, జిల్లా సినియార్ నాయకులు వరాల శ్రీనివాస్, రంగరవేణి లక్ష్మణ్, ఊలేందుల నరేష్, చంటి శ్రీనివాస్, మహిళ విభాగం నాయకురాలు సంగీత రెడ్డి, జంగ అపర్ణ, వీణ సల్మ, ఐలా ప్రసన్న, సంతోషిణి, చంటి శ్రీనివాస్, ఉప్పరి సంగీత, బసవేణి రాజేందర్, శీలం శ్రీనివాస్, హరిష్ శేఖర్, గుండేటి తిరుపతి, గాలిపల్లి రత్నాకర్ చారి, బండ అశోక్, సంతోష్ యాదవ్, బణాల కుమారస్వామి, సబ్బని భాస్కర్ తదితరులు ఉన్నారు

# చిన్నారి మృతికి కారకులైన వారిని శిక్షించాలి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్

నాగర్ కర్నూలు జిల్లా మల్లన్న జాతరలో రెండు సంవత్సరాల చిన్నారిని కాలుతో తన్ని చంపిన సర్పంచ్ పై ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు రజక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు నేరెళ్ల రమేష్ డిమాండ్ చేశారు. చిన్నారి మృతికి సంతాపంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా మల్లన్న జాతరలో చంద్రకళ కుటుంబాన్ని దర్శనానికి వెళ్ళనివ్వకుండా అడ్డుకొని ఆ కుటుంబం పై దాడి చేసి 2 నెలల చిన్న పాప అని చూడకుండా విచ క్షణా రహితం గా కొట్టి ,దాడి చేసి అభం శుభం తెలియని పసి కందు ప్రాణం తీసిన సర్పంచ్ పై హత్య కేసు నమోదు చేసి దాడికి పాల్పడిన వారందరి పైన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి దాడులు భవిష్యత్తులో జరగకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టాలని, అని అన్నారు.డబ్బు కులాహంకారంతో విర్రవీగుతున్న ఇలాంటి వారిపై అధికారులు,ప్రభుత్వం, నిష్పక్షపాతంగా విచారణ చేసి, దోషులను బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రజక సంఘం పట్టణ అధ్యక్షులు సుంకర అజిత్ కార్యదర్శి భూష రాజు పట్టణ నాయకులు రాచర్ల సర్వీస్ కనకారావు పోషి ఉల్లెంగల రమేష్ హరి సిపిఐ మహిళా సంఘం నాయకురాలు కరిష్మా రత్నకుమారి రజక సంఘం నాయకురాలు సత్తెనపల్లి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# గుడిపాడు శ్రీ మోక్ష వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవం

**పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల దంపతులు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 25.

పాల్వంచ కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ 9వ డివిజన్ గుడిపాడులో నూతనంగా పునర్నిర్మాణం జరిగిన శ్రీదేవి, గోదాదేవి సమేత శ్రీ మోక్ష వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవ 5వ రోజు పూజలు ఘనంగా నిర్వహించారు. బుధవారం పూజారి సింహాద్రి కందాల ఆనందకుమారాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రత్యేక హోమ పూజల్లో రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు పాల్గొన్నారు. అనంతరం దేవాలయం విశిష్టతలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత, 9వ డివిజన్ కార్పొరేటర్ చరపా శాంత, కార్పొరేటర్లు పైడిపల్లి జయలక్ష్మి, దంతేబోయిన నరేష్, ధర్మసోత్ నరేష్, కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, యర్రంశెట్టి ముత్తయ్య, కోండం వెంకన్న గౌడ్, ఆచార్యులు, డాక్టర్ యుగంధర్ రెడ్డి, కొత్తా వెంకటేశ్వర్లు, పైడిపల్లి మహేష్, వాసుమల్ల సుందర్ రావు, కందుకూరి రాము, దారా చిరంజీవి, మహీధర్, సందుపట్ల శ్రీనివాస రెడ్డి, రేనాటి శ్రీనివాసరావు, సందు ప్రభాకర్, మాలోత్ కోటి నాయక్, చరపా పాపారావు, రాములు నాయక్, బ్యాంకు చారి, డిష్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులను స్వామివారి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించిన గ్రామ జనసేన నాయకులు

గంపలగూడెం, నేషనలిస్ట్ వాయిస్

తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధిగాంచిన, ఎన్టీఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, నెమలి గ్రామంలో వెంచేసి ఉన్న శ్రీ వేణుగోపాలస్వామి వారి బ్రహ్మోత్సవాలకు ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభానును రావలసిందిగా నెమలి గ్రామ జనసేన నాయకులు బుధవారం నాడు జగ్గయ్యపేట ఆయన నివాసానికి వెళ్లి ఆహ్వానించారు.



# బిజెపి మైనార్టీ మోర్చా నేతల ఆధ్వర్యంలో మేయర్ కోలగని శ్రీనివాస్ కు ఘన సన్మానం

కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్

బిజెపి మైనార్టీ మోర్చా కరీంనగర్ నేతలు బుధవారం రోజున కరీంనగర్ మేయర్ కొలగని శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు. ప్ర ప్రథమంగా తెలంగాణ రాష్ట్రంలో కరీంనగర్ బల్దియా ను బిజెపి కైవసం చేసుకున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకొని , మేయర్ గా , కోలగని శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ , జిల్లా అధ్యక్షుడు సమీ పర్వేజ్ ఆధ్వర్యంలో బుధవారం రోజున కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో మేయర్ కోలగని శ్రీనివాస్ ను వారంతా మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మైనార్టీ మోర్చా నేతలు పవిత్ర రమజాన్ మాసాన్ని పురస్కరించుకుని కరీంనగర్ నగరంలో అవసరమైన సదుపాయాలు కల్పించాలని మేయర్ ను కోరారు.ముఖ్యంగా మస్జిద్ పరిసర ప్రాంతాలు మరియు మైనారిటీ వార్డుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ , మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎండి సమీ పరవేజ్ రాష్ట్ర నాయకులు ఎండి తాజ్,ఎండి బషీరుద్దీన్, జిల్లా నాయకులు ఎండి సమీ సిద్దిక్ షాదాబ్ , ఎండి అపాన్ తదితరులు పాల్గొన్నారు.



# డ్రైవర్ల కొరకు ఉచిత కంటే వైద్య శిబిరం

జమ్మికుంట: ఫిబ్రవరి 24, నేషనలిస్ట్ వాయిస్



తేదీ: గురువారం రోజున ఉదయం 11 గంటలకు మన కరీంనగర్ సిపి శ్రీ గౌస్ ఆలం సార్ ఆధ్వర్యంలో జమ్మికుంట వినాయక ఫంక్షన్ హాల్ లో మోటారు వాహనాల డ్రైవర్ల కొరకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడుతుంది కావున హెవీ గూడ్స్ వెహికల్ డ్రైవర్లు ఆటో డ్రైవర్లు మరియు ట్రాక్టర్ డ్రైవర్లు అందరికీ కంటి పరీక్ష నిమిత్తం అర్హులు అయిన వారికి ఉచిత కళ్ళజోడు గౌరవ కరీంనగర్ కమిషనర్ చేతుల మీదుగా పంపిణీ చేయబడతాయి కావున ఇట్టి విషయం తెలియపరచాలని జమ్మికుంట టౌన్ ఇన్స్పెక్టర్ తెలియజేశారు తప్పకుండా ప్రతి ఒక్కరు ఈ ప్రోగ్రాం కు హాజరు కాగలరు

# విద్యార్థులు శాస్త్రసాంకేతిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

**జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ ఎం. రాజేందర్**

చిట్యాల, ఫిబ్రవరి 25 నేషనలిస్ట్ వాయిస్ న్యూస్

విద్యార్థులు శాస్త్రసాంకేతిక విజ్ఞానాన్ని అలవర్చుకొని ఆధునిక ప్రపంచానికి తగిన విధంగా తమ సామర్థ్యాలను అభివృద్ధి చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ ఎం. రాజేందర్ గారు పిలుపునిచ్చారు.శ్రీహరికోట విజ్ఞాన విహారయాత్రకు బస్సు ప్రారంభం చిట్యాల మండలం జూకల్ ఉన్నత పాఠశాల నుండి భారత అంతరిక్ష పరిశోధన రాకెట్ ప్రయోగ కేంద్రం లిలిఇస్రో“లిలికు వెళ్లే విద్యార్థుల విజ్ఞాన విహారయాత్ర బస్సును ఆయన జెండా ఊపి ప్రారంభించారు.శాస్త్రవేత్తలతో చర్చలు విజ్ఞానానికి దోహదం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు ఇస్రో శాస్త్రవేత్తలతో నేరుగా చర్చలు జరిపి శాస్త్రసాంకేతిక అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఇలాంటి విజ్ఞాన యాత్రలు విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలు పెంపొందించడమే కాకుండా శాస్త్రీయ దృక్పథాన్ని మరింత బలపరుస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీ పింగిలి విజయపాల్ రెడ్డి గారు, జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి శ్రీ సామల రమేష్ గారు, గ్రామ సర్పంచ్ ఎలగొండ సంధ్య గారు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కోరుకొప్పుల కావ్య గారు, ఉప సర్పంచ్ శ్రీ మహమ్మద్ అమీర్ సోహెల్ గారు, వార్డు సభ్యులు ఎలగొండ తిరుపతి గారు, శ్రీమతి నూనెటి సుమలత గారు, శ్రీమతి దేవునూరు పరమేశ్వరి గారు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల సహకారం అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కృష్ణ ఉపాధ్యాయులు శ్రీమతి రాధికారాణి, శ్రీమతి మమత, శ్రీ రంజిత్ కుమార్, శ్రీమతి స్వరూప, శ్రీమతి రూప శ్రీ, శ్రీ రవీందర్ ప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు




# మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టం పురుషోత్తం ఆధ్వర్యంలో కౌన్సిలర్ కు సన్మానం

జమ్మికుంట: ఫిబ్రవరి 24, నేషనలిస్ట్ వాయిస్

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేసి 11వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన పొనగంటి విష్ణు ను మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రోజున హైదరాబాదులో రాష్ట్ర అధ్యక్షులు పుట్టం పురుషోత్తం, కౌన్సిలర్ పొనగంటి విష్ణును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విష్ణు మాట్లాడుతూ వార్డు ప్రజలు నాపై నమ్మకంతో నన్ను గెలిపించినందుకు ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా చేసి అందుబాటులో ఉండి వారికి సేవలందిస్తానని అన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీలో 11వ వార్డు ను మున్సిపాలిటీలోనే ఆదర్శ వాడుగా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు పొనగంటి మల్లయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# టిపియూఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

చిట్యాల ఫిబ్రవరి 25 నేషనలిస్ట్ వాయిస్ న్యూస్

చిట్యాల మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సట్లపల్లి మధు లకుం రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో చిట్యాల హై స్కూల్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి చేతుల మీదుగా టి పి యూఎస్ మండల టేబుల్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు సట్లపల్లి మధు లకుశీ రంజిత్ కుమార్ మాట్లాడుతూ సిపిఎస్ ను వెంటనేరద్దు చేయాలని డి ఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని హెల్త్ కార్డులను ఉద్యోగ ఉపాధ్యాయులకు నగదు రహిత వైద్యం అందించే విధంగా అమలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో టిపియూఎస్ చిట్యాల మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సట్లపల్లి మధు లకుశీ రంజిత్ కుమార్ రాష్ట్ర బాధ్యులు మారబోయిన మహేందర్ జిల్లా ఉపాధ్యక్షులు ఏదుల మనోహర్ జిల్లా కార్యదర్శి కానుగుల రఘుపతి గోపగాని భాస్కర్ బుర్రసదయ రఘునాథ రెడ్డి, మండల కోశాధికారి ప్రవీణ్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు సుధాకర్ ఏం కల్పన మండల కార్యదర్శిలు వి రజిత, బి రజిత తోట సతీష్ జిల్లా బాధ్యులు సాధు మమత లక్ష్మీపతి రాజు హైస్కూల్ మరియు వివిధ సంఘాల బాధ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# పారదర్శకంగా, పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

## ఇంటర్ పరీక్షా కేంద్రాలు తనిఖీ

**కరీంనగర్ బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**

జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రారంభమైన నేపథ్యంలో పలు పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తనిఖీ చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల( ఆర్ట్స్& కామర్స్), ముకరంపురాలోని నారాయణ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఇంటర్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను, సీసీ కెమెరా వ్యవస్థను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం, హాల్ టికెట్ల తనిఖీ, బందోబస్తు ఏర్పాట్లు తదితర విషయాలపై ఆరా తీశారు. ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసేలా చూడాలని అన్నారు. మాల్ ప్రాక్టీస్ కి ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జవాబు పత్రాల రవాణాకు పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్షలు పూర్తయ్యేంతవరకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలని అన్నారు. ఒకేషనల్ కోర్సులు కలుపుకొని జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు 15,389 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా మొదటిరోజు 400 మంది గైర్హాజరయ్యారు. 14,989 మంది పరీక్షలు రాశారు. మాల్ ప్రాక్టీస్ వంటి ఘటనలు ఏమీ చోటు చేసుకోలేదు.





# నూతన వధూవరులను ఆశీర్వదించిన సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్

**చిట్యాల ఫిబ్రవరి 25 నేషనలిస్ట్ వాయిస్ న్యూస్**

చిట్యాల మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు చింతల రమేష్ ముదిరాజ్ సంధ్యారాణిల ద్వితీయ పుత్రిక పయోస్నిక (హారిక) వినయ్ నూతన దంపతులను కలుసుకొన్న సినీ గేయ రచయిత, నంది అవార్డు గ్రహీత మిట్టపల్లి సురేందర్ శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు నూతన దంపతులు ఇద్దరూ సుఖ సంతోషాలతో పిల్లాపాపలతో సుఖమయ జీవితాలను గడపాలని దీవించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య అంబేద్కర్ యువజన సంఘం చిట్యాల మండల అధ్యక్షుడు జన్నె యుగంధర్ నాయకులు పుల్ల రవితేజ గురుకుంట్ల కిరణ్ మాసు రమేష్ పుల్ల సతీష్ కళాకారుడు పుల్ల ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



# స్వామివారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమన్వయ సమావేశం నిర్వహణ

**గంపలగూడెం, నేషనలిస్ట్ వాయిస్**

శ్రీ వేణుగోపాల స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లకు కావలసిన సహాయ, సహకారాలు అందిస్తామని, బ్రహ్మోత్సవాలకు వచ్చు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని గంపలగూడెం మండల తహసిల్దార్ వి రాజకుమారి అన్నారు. బుధవారం నాడు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధిగాంచిన, ఎన్టీఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, నెమలి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు 28-2-2026 తేదీ నుండి 5-3-2026 తేదీ వరకు జరుగు బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధ వారం నాడు వేణుగోపాల స్వామి వారి దేవస్థానం ఆవరణలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ శ్రీమతి నేల సంధ్య ఆధ్వర్యంలో సంబంధిత శాఖ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించబడింది. ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీమతి నేల సంధ్య మాట్లాడుతూ స్వామివారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పూర్తి కా వచ్చాయని, స్వామివారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పై సంబంధిత శాఖ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో టి సరస్వతి, నెమలి గ్రామ సర్పంచ్ దుబ్బాకల రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యులు కుంభ గిరి వెంకటకృష్ణ, గ్రామ పెద్దలు బెల్లం మధుసూదన్ రావు, వడ్లమూడి రాజశేఖర్, వనమా చిన్న అనంతరామయ్య, కే సురేష్, ఆలయ సిబ్బంది, గ్రామస్తులు, భక్తజనం పాల్గొన్నారు.



# మహిళల ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**




మహిళల నుంచి వచ్చే ఫిర్యాదులపై అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ఆదేశించారు. లైంగిక వేధింపుల నిర్మూలన చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికారిత కేంద్రం ద్వారా పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిర్మూలన చట్టం 2013 పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో లోకల్ కమిటీ మెంబర్ రాజా రెడ్డి ఈ చట్టంపై అవగాహన కల్పించారు. పని ప్రదేశాల్లో మహిళల రక్షణ కోసం ఈ చట్టం ఎంత ముఖ్యమో వివరించారు. లైంగిక వేధింపుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పద్ధతులపై అవగాహన కల్పించారు. ఫిర్యాదులకు సంబంధించిన అంశంపై వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే హాజరై మాట్లాడారు. జిల్లాలో మండల స్థాయిలో ఎంపీడీవోలు నోడల్ అధికారులుగా, మున్సిపల్ పరిధిలో మున్సిపల్ కమిషనర్లు నోడల్



అధికారులుగా వ్యవహరించాలని తెలిపారు. ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీలు (×జజ) ఏర్పాటు చేసి, మహిళల ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పరిష్కరించాలని పేర్కొన్నారు. నోడల్ అధికారులు చట్టం గురించి సందేహాలను అడిగి తెలుసుకున్నారు. పని ప్రదేశాల్లో మహిళలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రశాంతమైన వాతావరణం కల్పించాల్సిన అవసరం అధికారులపై ఉందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఇందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం. సరస్వతి, మున్సిపల్ కమిషనర్లు, సిడిపిఓలు, ఎంపీడీవోలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సిద్ధమైన విద్యార్థులను పరీక్ష కేంద్రాల వద్ద కోలాహలం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్**

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం వార్షిక పరీక్షలు ప్రారంభమవడంతో జిల్లావ్యాప్తంగా పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థుల సందడి నెలకొంది. తెల్లవారుజామునే పరీక్ష కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు హాల్‌టికెట్లు పరిశీలించుకుంటూ, చివరి నిమిషం పునశ్చరణలో నిమగ్నమయ్యారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థుల రాకపోకలతో కోలాహలం కనిపించగా, కొంతమంది తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను పరీక్షలకు తీసుకువచ్చి ధైర్యం చెప్పారు. కేంద్రాల వద్ద అధికారులు, సిబ్బంది ఏర్పాట్లు చేసి విద్యార్థులను సమయానికి లోపలికి అనుమతించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షతో ఈ ఏడాది పరీక్షా ప్రక్రియ ప్రారంభమైందని అధికారులు తెలిపారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు తగిన చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. విద్యార్థులు సమయానికి కేంద్రాలకు చేరుకుని, నిబంధనలు పాటిస్తూ పరీక్షలు రాయాలని అధికారులు సూచించారు.



# పర్యాటక ప్రాంతంగా తీగలనాగరం చెరువు - ఎమ్మెల్యే జిఎంఆర్

## ఒక కోటి 30 లక్షల రూపాయలతో చెరువు

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**అమీన్పూర్ / నేషనలిస్ట్ వాయిస్ :**

బీరంగూడ డివిజన్ పటేల్ గూడ పరిధిలోని తీగలనాగరం చెరువును పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. చెరువు పరిధిలో ఒక కోటి 35 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఫెన్సింగ్ నిర్మాణ పనులకు బుధవారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటేల్ గూడ పరిధిలోని వివిధ కాలనీల ప్రజల సౌకర్యార్థం చెరువు అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే బండ్ పనులు పూర్తి కావడం జరిగిందని తెలిపారు. చెరువు అన్యాక్రాంతం కాకుండా ఉండేందుకు పూర్తిస్థాయిలో ఫెన్సింగ్ వేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని చెరువుల సంరక్షణకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, హెచ్ఎండబ్ల్యూఎస్ ఇరిగేషన్ ఈఈ మల్లేష్, డిఈ రాజశేఖర్, ఏఈ గులాం, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.







# అంగన్వాడి సెంటర్ తనిఖీ చేసిన కార్పొరేటర్ స్వప్న

## గ్రామ ఆరోగ్య పరిశుభ్రత పోషణ దినోత్సవం పాల్గొన్న కార్పొరేటర్ స్వప్న

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 25.**

కొత్తగూడెం కొత్తగూడెం అర్బన్ రామవరం 19 డివిజన్ లో విలేజ్ హెల్త్ శానిటేషన్ న్యూట్రిషన్ డే సందర్భంగా చిట్టీ రామవరం 2 అంగన్వాడి సెంటర్ లో ఫస్ట్ డోస్ హ్యూమనైజేషన్ జరిగింది.రెండు అంగన్వాడీ సెంటర్స్ ని పార్వతి సూపెర్వైజర్ విజిట్ చెయటం జరిగింది. ఈ సందర్భంగా 19 డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ కేతావత్ స్వప్న ని ఆహ్వానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గర్భిణి బాలింతలు వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వారి తల్లులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం కొత్తగూడెం మొట్టమొదటి కార్పొరేషన్ లో 19 డివిజన్ మొట్టమొదటి కార్పోరేట్ స్వప్న కి సూపర్వైజర్ అంగన్వాడి టీచర్స్ ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ శ్రీదేవి,రాధికా తులసి,రజిత, రమాదేవి, బస్తీ దవాఖాన గవర్నమెంట్ అజయ్ డాక్టర్, గవర్నమెంట్ స్కూల్ హెచ్ఎం ప్రిస్కిల్లా మేడం, కిషన్ సార్, హెల్త్ డిపార్ట్మెంట్ 14 నెంబర్ రామవరం హాస్పిటల్స్ సి ఓ.శ్రీనివాస్ కవిత నర్స్, ఆశ భవాని, గ్రామ పెద్దలు గోబ్రియ నాయక్, మూడు రమేష్,బోడ కృష్ణ, రాజకుమార్,, హరి, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.




# కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో నూతన రిసెప్షన్, గ్రీవెన్స్ సెల్‌ను ప్రారంభించిన పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

## ప్రజల ఫిర్యాదుల పరిష్కారానికి తక్షణ వేదికగా గ్రీవెన్స్ సెల్

## ట్రాఫిక్ సేవలన్నీ ఒకే చోట పొందేలా ఏర్పాటు

**కరీంనగర్, నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 25:**

ప్రజలకు మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించడమే లక్ష్యంగా కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన రిసెప్షన్ మరియు గ్రీవెన్స్ సెల్‌ను కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం బుధవారం అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని, సామాన్య ప్రజలు తమ ఫిర్యాదులను నేరుగా అధికారులకు విన్నవించుకునేందుకు ఈ గ్రీవెన్స్ సెల్ ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ సెల్ ద్వారా లభించే సేవలు:ఫిర్యాదుల స్వీకరణ: ట్రాఫిక్ ఉల్లంఘనలు, వేధింపులు లేదా ఇతర ఇబ్బందులపై ప్రజలు ఇక్కడ నేరుగా ఫిర్యాదు చేయవచ్చు. సలహాలు & సూచనలు: నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సంబంధించి ప్రజలు తమ విలువైన సలహాలను, సూచనలను అందించవచ్చు. సత్వర పరిష్కారం: బాధితుల నుండి వచ్చే ప్రతి ఫిర్యాదును రికార్డ్ చేసి, నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. పోలీస్ సేవలు: చలాన్ల వివరాలు, రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన వంటి అన్ని రకాల ట్రాఫిక్ సంబంధిత సేవలు ఇక్కడ అందుబాటులో ఉంటాయి. పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ప్రజలు ఈ గ్రీవెన్స్ సెల్ సేవలను వినియోగించుకోవాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ , భీంరావు, ట్రాఫిక్ ఏసీపీ యాదగిరిస్వామి, ఇన్స్పెక్టర్ కరీముల్లాఖాన్ ఇతర పోలీసు అధికారులు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.






# సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న - ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 25**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ పాల్గొన్నారు.ముందుగా జయంతి వేడుకల సందర్భంగా బోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించి అనంతరం సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి,అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు,ఆర్డీవో కృష్ణ రెడ్డి,డీఆర్డీఓ నాగిరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య,సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలు సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు.బంజరాల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ అన్నారు.గిరిజనుల సంస్కృతి సంప్రదాయంలను కాపాడిన మహానియడు,గిరిజనులను అహింస వైపు నడిపిన




మహనీయుడు సేవ సత్యం సమానత్వం విలువలను బోధిస్తూ బంజారాల ఐక్యతకు సేవాలాల్ కృషి చేశారన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**నేషనలిస్ట్ వాయిస్ రామన్నపేట మండలం ఫిబ్రవరి 25**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం దుబ్బాక గ్రామానికి చెందిన పోనుగోటి లింగారావు కుమార్తె వివాహము పట్టణ కేంద్రంలోని గరిక వేదశ్రీ గార్డెన్ లో జరగగా నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపీపీ నీల దయాకర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు, మాజీ ఎంపీటీసీలు దోమల సతీష్, ఎండి అమీర్, దుబ్బాక బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గుండాల రాంబాబు, జనంపల్లి ఉప సర్పంచ్ చొప్పరి నరసింహ, వార్డు మెంబర్లు బైరోజు పురుషోత్తం, నల్ల సైదులు, కన్నెబోయిన వెంకటేశం, నాయకులు గట్టు భిక్షం, బైరోజు ధనుంజయ, వల్లమల్ల ఆనందు తదితరులు పాల్గొనడం జరిగింది.



# ఇంజనీర్ లీలా మోహన్ జీవితం ఆదర్శం

**ప్రజల పక్షాన పనిచేసే వాళ్ళు ఎప్పటికిచిరస్మరనీయులే.**

**వర్ధంతి సభలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు**

**అనాధాలకు అన్నదానం చేసి ఔదార్యం చాటుకున్న స్నేహితులు**

**ఖమ్మం బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్) పిబ్రవరీ 25**

ప్రజల పక్షాన నిలబడి పని చేసే వాళ్ళు భౌతికంగా లేకపోయినా సమాజంలో చీరస్మరనీయులుగా నిలిచి పోతారని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు కొనియాడారు.ఖమ్మంలోని అన్నం ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో బుధవారం జరిగిన పంచాయతీ రాజ్ ఇంజినీర్ అసోసియేషన్ జిల్లా మాజీ అధ్యక్షులు మురారీ లీలా మోహన్ వర్ధంతి సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. లీలా మోహన్ మిత్ర బృందం సభ్యులైనా సీనియర్ పాత్రికేయులు ఆకుతోట ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన ఈ వర్ధంతి సభలో ఆయన మాట్లాడుతూ,లీలా మోహన్ ఇంజనీర్ గా ప్రజలకు సేవలు అందిస్తూనే మరోవైపు సమాజంలోని అట్టడుగు వర్గాలకు చేయుటనిచ్చేవారని కొనియాడారు. ఎంత కాలం జీవించమన్నది కాదని, ఎలా జీవించమన్నదే ముఖ్యమని ఆయన అన్నారు.చిన్న వయసులోనే లీలా మోహన్ మనకు దూరం ఐనప్పటికీ, ఆయన సేవలు కొనసాగించడం ద్వారా... ఆయన ఆశయాలు నెరసెర్చిన వాళ్ళ మవుతామవని హితవు పలికారు.రెండు దశాబ్దాల క్రితం ఆయన స్వర్గీయులు ఐనప్పటికీ,లీలా మోహన్ మిత్ర బృందం ఆధ్వర్యంలో ఆయన వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. సమాజంలో పేద వర్గాల అభ్యున్నతి కోసం పని చేయడం ద్వారానే మన జీవిత లక్ష్యం నెరవేరుతోందని,అలాంటి కోవకు చెందిన లీలా మోహన్ చీరస్మరనీయుడని పేర్కొన్నారుఇంజనీర్ల తో పాటు మేదో సంపత్తి కలిగిన ప్రతి ఒక్కరూ, సమాజ పురో అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ప్రముఖ శ్రీకవిత విద్యాసంస్థల చైర్మన్ పారుపల్లి ఉషాకిరణ్ మాట్లాడుతూ,

ఈనాటి యువత విష సంస్కృతి ని విడనాడి, తమ భవిష్యత్ కు బాటలు వేసుకోవాలని సూచించారు. అలాగే లీలా మోహన్ వలె, వృత్తి ధర్మాన్ని నిర్వహిస్తూనే...తన చుట్టూ ఉన్న సమాజానికి ఉపయోగపడుతూ,మంచి పేరు సంపాదించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముందుగా లీలా మోహన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనాధలకు అన్నదానం చేశారు ఈ కార్యక్రమంలో రిటైర్ ఇంజనీర్ తెనాలి సుబ్బారావు, కార్పొరేటర్ నాగుల్ మీరా,అన్నం ఫౌండేషన్ అన్నం శ్రీనివాసరావు, సీనియర్ పాత్రికేయులు బొల్లం శ్రీనివాస్(సాక్షి), కనకం సైదులు (10టివి),వెన్నబోయిన సాంబశివరావు(టి న్యూస్), జి.ప్రశాంత్ రెడ్డి(వెలుగు),శెట్టి రజినీకాంత్(ప్రైమ్ నైన్ టివి), బి.ఉదయ్(ఆర్టివి), వనం





నాగయ్య(కెరటం), మందటి వెంకట రమణ(నమస్తే తెలంగాణ) మందుల ఉపేందర్(మెగా టివి) ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగుద్దేటి రమేష్ బాబు(వార్త),కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, బండారి శేఖర్,పెరబోయిన తిరుపతి రావు,జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# బాలికల ఉన్నత పాఠశాలకు బీరువా బహుకరణ

**నేషనలిస్ట్ వాయిస్ రామన్నపేట మండలం ఫిబ్రవరి 25**

దివంగత రిటైర్డ్ ఉపాధ్యాయులు వైద్యం జగన్మోహన్ సక్కుబాయి దంపతుల స్మారకార్థం యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట పట్టణ బాలికల ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థిని పందిరి పద్మా రమేష్ బుధవారం పాఠశాలకు బీరువాను బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు సహకరించాలని, పాఠశాల సౌకర్యార్థం పూర్వ విద్యార్థిని పందిరి పద్మా రమేష్ బీరువాను అందించడం అభినందనీయమన్నారు. వారి వెంట వైద్యం వెంకటేష్ ,వైద్యం జగన్మోహన్ మనవరాళ్లు వైద్యం గాయత్రి సూరజ్, పందిరి సాయి సింధు, వైద్యం ఇషాన్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు



## అంగన్వాడి సెంటర్ , హెల్త్ సబ్ సెంటర్ కు భూమి పూజ

**నేషనలిస్ట్ వాయిస్ రామన్నపేట మండలం ఫిబ్రవరి 25**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని సిరిపురం గ్రామ సర్పంచ్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో అంగన్వాడి సెంటర్ మరియు సబ్ హెల్త్ సెంటర్ కు భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యం జ్యోతి ,వార్డు సభ్యులు జెల్లా సూర్యకళా శ్రీనాథం, గాదే శంకరయ్య, కూనూరు రమేష్, పున్న వెంకటేశం, పగుడాల లక్ష్మి, మోటే స్వామి, కంకల అర్చన మల్లేశం, కట్ట భానుశ్రీ సతీష్ రెడ్డి, గాదే యాదగిరి, సంగిశెట్టి మహేష్, హెల్త్ సబ్ సెంటర్ స్థల దాత రాపోలు నర్సయ్య , అంగన్వాడి టీచర్స్,హెల్త్ డిపార్ట్మెంట్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సమస్యలను పరిష్కరించాలని CITU ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ ముందు బైఠాయించిన మున్సిపల్ కార్మికులు

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25**

సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా కి వినతిపత్రం అందజేత కమిషనర్ వారం రోజుల్లోగా సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించిన కార్మికులు కమిషనర్ ఇచ్చిన హామీ ప్రకారం వారం రోజుల్లోపు సమస్యలు పరిష్కరించకుంటే పనులు బంద్ చేసి సమ్మె చేస్తామన్న జ×ుఖ నాయకులు మూషం రమేష్ , కోడం రమణ లు డిమాండ్ ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కాసారపు శంకర్ , సిరిసిల్ల మున్సిపల్ అధ్యక్షులు ఏల్పుల బాలయ్య , రాజయ్య , బాబా కిషన్ , మమత , లక్ష్మి , యశోద , నరేష్ , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల కోసం పాటుపడే నాయకుడు మున్సిపల్ వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ ఘన సన్మానం

**ఖమ్మం బ్యూరో (నేషనలిస్ట్ వాయిస్) పిబ్రవరి 25**

బుధవారం తండ్రికి తగ్గ తనయుడు ప్రజల కోసం పాటుపడే వ్యక్తి గ్రానైట్ అనుబంధమైన వ్యక్తి గ్రానైట్ సమస్యలపై పోరాడే వ్యక్తి మంచి గుణం ఉన్న వ్యక్తి అందర్నీ కలుపుకుపోయే వ్యక్తి ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ , ప్రెసిడెంట్ ,ఆధ్వర్యంలో ఏదులాపురం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా స్వగ్రామం తెల్దారు పల్లి లో కలిసి సన్మానం. చేయడం జరిగినది పలు సమస్యలు వాళ్ళ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది, మీకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని, మాటియటం జరిగినది, మున్సిపల్ వైస్ చైర్మన్,తమ్మినేని నవీన్,కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు వైస్ ప్రెసిడెంట్ పాషా,వైస్ ప్రెసిడెంట్ గిరి,మరో వైస్ ప్రెసిడెంట్ భద్రం,సెక్రటరీ జానీ, ట్రెజరర్ టు రామ్మూర్తి,జాయింట్ సెక్రెటరీ నరసింహారావు, ఈసీ మెంబర్ వడ్లకొండ శీను, పాల్గొనడం జరిగినది



## నిషేధిత గంజాయిని తాగుతూ అమ్ముతున్న వ్యక్తుల పై కేసు నమోదు ఒక వ్యక్తి రిమాండు

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి**



ఈ సందర్భంగా సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ ఖ.కృష్ణ మాట్లాడుతు...తేదీ 24-02-2026 నాడు మద్యాహన్నం కొంత మంది వ్యక్తులు నిషేధిత గంజాయి తాగుటకు ఒక ప్రదేశానికి వస్తున్నారని సమాచారం మేరకు పోలీస్ సిబ్బంది సిరిసిల్లలోని బతుకమ్మ ఘాట్ దగ్గరలోని మడేలయ్య గుడి వద్దకు వెళ్ళగా అక్కడ ఇద్దరు వ్యక్తులు పోలీసు వారిని చూచి పారిపోవుటకు ప్రయతించగా మా పోలీసు సిబ్బంది వారిని పట్టుకొని విచారించగా నిందితులు చేట్టిపెల్లి నవీన్, మండేపల్లి గ్రామం, తంగళ్ళపల్లి మండలం, మరొక వ్యక్తి కలిసి సిరిసిల్ల కు చెందిన మరోఇద్దరు వ్యక్తుల వద్ద గంజాయి కొనుక్కొని, గత కొంత కాలంగా తాగుతూ జల్సాలకు అలవాటు పడినారని, అప్పటి నుండి వారికి అవసరం ఉన్నపుడల్లా మందేపల్లి మరియు సిరిసిల్ల కు చెందిన ఇద్దరు వ్యక్తుల వద్ద గంజాయి కొంటామని తెలిపినారు. వారు తాగి మిగిలినది అవసరం ఉన్న వారికి అదిక ధరలకు అమ్ముతామని తెలిపి కూడా వారి వద్ద గల గంజాయి ని తాగడాని మరియు అమ్మడానికి సిద్దంగా ఉండగా మా పోలీస్ వారు పట్టుకొని గంజాయి తో యుక్తంగా నిందుతులను పోలీస్ స్టేషన్ కి తీసుకు వచ్చి కేసు నమోదు చేసి రిమాండుకి పంపనైనది. అని తెలిపినారు.మరికొంత మంది.. స్వాదినపరుచుకొన్న వాటి వివరాలు50 గ్రాముల గంజాయి,మొబైల్ ఫోన్స్ రెండురెండు గంజాయి సిగరెట్లు ఒక ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్.ఎవరైనా నిషేదిత గంజాయి మరియు ఇతర మదక ద్రవ్యాలను తీసుకొన్న అమ్మిన రవాణా చేసిన వారి పై చట్ట రిత్య కఠిన చర్యలు తిసుకోనబడతాయని సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ హెచ్చరించినారు.

# తెలంగాణ రాష్ట్ర 4thపోలీస్ స్పోర్ట్స్ - మీట్‌లో జిల్లా పోలీసుల ఉత్తమ ప్రదర్శన

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25**

08 పతకాలతో (04-గోల్డ్, -04 కాంస్యం) సత్తా చాటిన జిల్లా పోలీస్ క్రీడాకారులు క్రీడాకారులను అభినందించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే. సైబరాబాద్ కమిషనరేట్ వేదికగా ఫిబ్రవరి 16 నుండి 21 తేదీ వరకు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర 4వ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో జిల్లా పోలీసు క్రీడాకారులు విశేష ప్రతిభ కనబరిచి మొత్తం 08 పతకాలు (04-బంగారు, 04-కాంస్య) సాధించడం పట్ల జిల్లా ఎస్పీ సంతోషం వ్యక్తం చేశారు.ఈసందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో విజేతలకు పతకాలు అందజేసి అధికారులను,సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. క్రీడలు మానసిక దృఢత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. గెలుపోటములు సహజమని,విజేతలు జాతీయ స్థాయిలో మెరుగైన ప్రదర్శన ఇవ్వడానికి కృషి చేయాలన్నారు.ఓటమి చెందిన వారు నిరాశ చెందకుండా తమలోపాలను సరిదిద్దుకొని ముందుకు సాగాలని సూచించారు.

**పథకాలు సాధించిన వారి వివారలు..**

లాన్ టెన్నిస్ విభాగంలో జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ మధుకర్ కాంస్య పతకాన్ని



సాధించారు.బ్యాట్మింటన్ మిక్స్‌డ్ డబుల్స్ లో డిసిర్బీ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు కాంస్య పతకాన్ని సాధించారు.టేబుల్ టెన్నిస్ లో ఏ. ఆర్.ఎస్.ఐ లు సత్యనారాయణ, ఆనంద్ లు కాంస్య పతకాలను సాధించారు.కాయకింగ్ లో ఆర్మ్‌డ్ రిజర్వ్ కానిస్టేబుల్ సతీష్ 500 మీటర్స్ సింగిల్ మరియు 500 మీటర్స్ డబుల్స్ , 200 మీటర్స్ సింగిల్ లో బంగారు పతకాన్ని సాధించారు. కాయకింగ్ లో ఆర్మ్‌డ్ రిజర్వ్ కానిస్టేబుల్ గంగరాజు 500 మీటర్స్ సింగిల్ మరియు 500 మీటర్స్ డబుల్స్ లో బంగారు పతకాన్ని సాధించారు.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656